

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 17 మార్చి 2026 15 పేజీలు




# కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పనున్న జీవన్ రెడ్డి..?

- కాంగ్రెస్ ఫ్లెక్సీలు తొలగింపు... జీవన్‌రెడ్డి సంచలన నిర్ణయం..?
- నలభై ఏళ్ల కాంగ్రెస్ ప్రయాణానికి ముగింపు..? జీవన్‌రెడ్డి సంకేతాలు
- రేవంత్ సర్కార్‌పై అసంతృప్తి... కాంగ్రెస్ వీడే దిశగా జీవన్‌రెడ్డి
- పార్టీ రంగుకు రామ్ రామ్... జీవన్‌రెడ్డి వ్యాఖ్యలతో రాజకీయాల్లో కలకలం

సూర్య జగిత్యాల ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి గుడ్‌బై చెప్పే యోచనలో ఉన్నారనే వార్తలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సోమవారం ఆయన నివాసంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను కార్యకర్తలు తొలగించడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చింది. జీవన్‌రెడ్డి ఆదేశాల మేరకే ఈ ఫ్లెక్సీలను తొలగించినట్లు సమాచారం.ఇటీవలి కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ధిక్కార స్వరం వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఇవాళ రైతులతో కలిసి కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ మార్పుపై అధికారికంగా ఎలాంటి స్పష్టత ఇవ్వకపోయినా ఆయన చర్యలు పార్టీ మార్పు సంకేతాలుగా భావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.జీవన్‌రెడ్డి పార్టీ మారాలని కార్యకర్తలు కూడా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ "పార్టీ రంగుకు, గుర్తుకు రామ్ రామ్" అంటూ వ్యాఖ్యానించినట్లు సమాచారం. 8లో



## మహాత్మ జ్యోతి బాపులే
# గురుకులాన్ని టాప్‌లో ఉంచండి..

- అత్యుత్తమ విద్య బోధనకు కేరాఫ్ గా తీర్చిదిద్దండి..
- విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలి..
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..
- గురుకుల బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ..

సూర్య తిమ్మాపూర్

అత్యుత్తమ విద్యా బోధనకు కేరాఫ్ అడ్రస్ గా మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాన్ని తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు. అత్యుత్తమ విద్యను బోధించాలని మంచి ఫలితాలు సాధించి గురుకులాన్ని టాప్ లో నిలబెట్టాలని పేర్కొన్నారు. తిమ్మాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. మెనూ ప్రకారం టిఫిన్ లంచ్ (మిగతా 8లో)





# అమ్మో పులి...!

సూర్య కొడిమ్యాల

మండలంలోని సూరంపేట, దమ్మయ్యపేట, గంగారాం తండా అటవీ పరిధిలో గత కొన్ని రోజులుగా పులి సంచారం కొనసాగుతుండడంతో రైతులు, గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు (మిగతా 8లో)



- రైతుల్లో భయాందోళన
- గత కొన్ని రోజులుగా కొడిమ్యాల రేంజ్ పరిధిలో సంచారం
- పాడి పశువులపై పులి వరుస దాడులు
- పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్న గ్రామస్తులు

# లంచం తీసుకున్న కేసులో సూపరింటెండెంట్ అరెస్ట్



- ఫైళ్లలో లోపాలు దాచేందుకు లంచం తీసుకున్న అధికారి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్‌లోని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్స్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఎగల మధుసూదన్ (50) ను లంచం తీసుకున్న కేసులో ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు.ఏసీబీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఫైళ్ల పరిశీలన మరియు ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న దస్త్రాల్లో ఉన్న లోపాలను దాచిపెట్టి సరిచేయడానికి ఉద్యోగులు, కాంట్రాక్టర్ల నుంచి యూపీఐ ద్వారా లంచాలు డిమాండ్ చేసి స్వీకరించినట్లు అధికారులు (మిగతా 8లో)



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 17 మార్చి 2026



# మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**- ప్రజావాణిలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి రైతులతో కలిసి వినతి**

**- ఇందిరా భవన్ నుండి కలెక్టరేట్ వరకు రైతులతో బైక్ ర్యాలీ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి జీవన్ రెడ్డి రైతులతో కలిసి ర్యాలీగా కలెక్టరేట్ కు తరలివెళ్లారు. అనంతరం రైతులతో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజావాణి లో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో సుమారు 50 వేల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగుచేస్తున్నారని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. మొక్క జొన్న రైతులు వన్య ప్రాణుల బెడద, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంట సాగు చేస్తున్నారని,కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యంతో రైతులకు కనీస



మద్దతు దర రూ.2400 దక్కడం లేదన్నారు. ఏటా ఈదురుగాలులు, వడగళ్ల వానతో మొక్క జొన్న రైతులు పంట నష్టపోతున్నారని, రాష్ట్రంలో పంటల బీమా పథకం అమలులో లేకపోవడంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే పరిహారం అందజేయాలన్నారు.మొక్క జొన్న రైతులు ఎకరానికి 30 వేలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్నారని వివరించారు. పంట చేతికి వచ్చిన కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడంతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జాప్యంతో రైతులకు కనీస మద్దతు ధర పొందలేకపోతున్నారని వెల్లడించారు.ప్రతి క్వింటాల్ పై రైతు రూ.500 చొప్పున సుమారు 30 క్వింటాళ్లకు ఎకరానికి సుమారు 15000 నష్టపోతున్నారని, ఉమ్మడి రాష్ట్రంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి మార్కెఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారనీ గుర్తు చేశారు. పంట సాగు చేసే సమయంలోనే పరిమితి లేకుండా రైతులకు భరోసా కల్పించేలా రైతు భరోసా పంట సాగు చేపట్టేందుకు రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, కనీస మద్దతు ధర కల్పించడంతోపాటు కోతుల బెడద నివారించేందుకు చర్యలు చేపట్టాలని, గతంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు నిర్వహించిన చోట ఉగాది పండుగ నుండి మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజావాణికి 57 ధరఖాస్తులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 57 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

**సూర్య జగిత్యాల**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో ఎస్పీ అశోక్ కుమార్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## హనుమాన్ మాల వేసుకున్న విద్యార్థులకు నో ఎంట్రీ

**- ఆందోళన చేపట్టిన దీక్ష పరులు - పర్నిచర్ ధ్వంసం**

**- అన్ని మతాలు సమానమే ప్రిన్సిపాల్**

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలో హనుమాన్ మాల వేసుకున్న విద్యార్థులను పాఠశాలలోకి అనుమతించకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణానికి చెందిన నిఖిల్ భరత్ ప్రైవేట్ పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. హనుమాన్ దీక్ష తీసుకున్న ఐదుగురు విద్యార్థుల ను పాఠశాల యాజమాన్యం తరగతులకు అనుమతించకపోవడంతో వివా దం చెలరేగింది.ఈ విషయం తెలుసుకున్న హనుమాన్ మాలధారులు,బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాఠశాల వద్దకు చేరుకొని యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థుల మతాచారాలను గౌరవించకుం డా ఇలా ప్రవర్తించడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ పాఠశాల పర్నిచర్ ధ్వంసం చేశారు. కొంతసేపు పాఠశాల ముందు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు పాఠశాలకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఇరు వర్గాలతో మాట్లాడి ఉద్రిక్తతను చల్లార్చే ప్రయత్నం చేశారు. యాజమాన్యం జరిగిన పొరపాటుకు వివరణ ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది. ఈ ఘటనతో పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ హనుమాన్ దీక్ష కొనసాగుతున్న సమయంలో పాఠశాలకు రావొద్దని చెప్పి, దీక్ష విరమణ అయ్యేవరకు 21 రోజుల పాటు సెలవు తీసుకోవాలని బలవంతంగా లీవ్ లెటర్ రాయించుకున్నారని ఆరోపించారు. ఇది విద్యార్థుల మత స్వేచ్ఛకు భంగం కలిగించే చర్య అని అన్నారు.స్థానికులు కూడా ఈ ఘటన పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మొదటి నుంచే ఈ పాఠశాల యాజమాన్యం ఇలాంటి చర్యలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. విద్యార్థుల హక్కులను గౌరవించాలని, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**- అన్ని మతాలు సమానమే...**

**- వి.బి.మహర్షి ప్రిన్సిపాల్**



గత 30 ఏళ్లుగా కులాలకు, మతాలకు అతీతంగా పాఠశాలను నిర్వహిస్తున్నాం. ఎంతో మంది విద్యార్థులను అన్ని మతాలను, సంస్కృతులను గౌరవించేలా తీర్చిదిద్దామని. పాఠశాలలో అన్ని మతాల పండుగలను గౌరవంగా భక్తితో నిర్వహిస్తామని. ముస్లింలు బురఖాలు, క్రిష్టియన్ల ప్రత్యేక డ్రెస్సులు, హిందువులు మాలలను వేసుకుని రావడాన్ని నిషేధించినట్లు చెప్పారు. విద్యా వాతావరణానికి ఆటంకం కలగకుండా ఉండేందుకు, విద్యార్థుల దృష్టి చదువులపైన ఉండే లా చేసేందుకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నామన్నారు. కానీ తల్లిదండ్రులు, మాలధారులు వచ్చి పర్నిచర్ ధ్వంసం చేయడం బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## నూతన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను సోమవారం రోజు మేడిపల్లి మండల ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 30లోపు గృహప్రవే శాలు చేయాలని కోరారు. బిల్లుల విషయంలో జాప్యం జరిగితే తమ దృష్టికి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వందన, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ డి ఇషాక్, గ్రామ సర్పంచ్ సంజన శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కార్మికుల ఆరోగ్యంతో పట్టణ శుభ్రత...

**- మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి**

**సూర్య మెట్‌పల్లి**



మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంతో ఉంటేనే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ క్యాంప్ నిర్వహించి పారిశుధ్య సిబ్బందికి అన్ని రకాల రక్త పరీక్షలు చేశారు. అవసరమైన వారికి చైర్మన్ మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు గుడికందుల అజయ్, మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, నునుగొండ నరేష్, నాయకులు జక్కం బాబు, అరిగేల రాకేష్, డి ఈ నాగేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, హెల్త్ సిబ్బంది డాక్టర్ అంజిత్ రెడ్డి,డాక్టర్ నాగార్జున, సూపర్వైజర్ జగన్నాథం, ఏ ఎన్ ఎం ఎస్ శారదా, సునీత, సుజాత, వినీత, నరేష్, నిజాం, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న పాఠశాల తరగతి గదులను పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి మండల విద్యాధికారి

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని అయిలపూర్,సర్వరాజ్ పూర్,కల్లూరు మండల పరిషత్ పాఠశాలల శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను మండల అభివృద్ధి అధికారి వి.రామకృష్ణ మండల విద్యాధికారి గంగుల నరేశం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సర్వరాజ్ పూర్,కల్లూరు పాఠశాల ఒక్కొక్క తరగతి గదిని, ఐలాపూర్ పాఠశాలలోని ఆరు తరగతులు కూల్చివేసేందుకు అనుమతి పొందినందున వాటిని కూల్చివేసి వాటి స్థానములో నూతన తరగతి గదులు నిర్మాణం చేపట్టి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావలన్నారు.ఈ కార్యక్రమంలో అయిలపూర్ సర్పంచి రామకృష్ణ,సర్వరాజ్ పూర్ సర్పంచి రాజ్ కుమార్,కల్లూరు సర్పంచి చీట్నేని లత రమేష్ ప్రధానోపాధ్యాయులు నర్సింహమూర్తి,కిష్టయ్య,నరహరి, సంతోష్‌లు పాల్గొన్నారు.



## జిల్లాలో వెంటనే మక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్‌కు ఎంపీ అర్వింద్ ధర్మపురి లేఖ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో రైతులు పండించిన మక్క పంటకు సంబంధించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి లేఖ రాశారు. జిల్లాలో ఈ సంవత్సరం పెద్ద ఎత్తున మక్క పంట పండిందని, అయితే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ఆలస్యం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మక్కకు కనీస మద్దతు ధర రూ.2400 ప్రకటించినప్పటికీ, కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాల్‌కు రూ.1700 నుంచి రూ.1800 వరకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీని వల్ల ప్రతి రైతు సగటున రూ.20,000 నుండి రూ.25,000 వరకు నష్టపోతున్నారని ఎంపీ తెలిపారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి మక్కను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు.అలాగే రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి, మక్క కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి సూచించారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 17 మార్చి 2026



# వరిపై తెగుళ్ల ముప్పు

## - మొగి పురుగు, అగ్గి తెగులుతో రైతుల ఆందోళన
## - గొలక దశలో ఎండిపోతున్న వరి కంకులు... - దిగుబడిపై అనిశ్చితి

**సూర్య కోనరావుపేట**

యాసంగి సీజన్‌లో సాగు చేసిన వరి పంటపై తెగుళ్ల ప్రభావం పెరుగుతుండటంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. మొగి పురుగు, అగ్గి తెగులు సోకడంతో పంట దిగుబడి తగ్గిపోతుందే మోనన్న భయం రైతులను వెంటాడుతోంది. ఒకవైపు సాగునీటి కొరత, మరోవైపు తెగుళ్ల ప్రభావంతో అన్నదాతలు పంటలను కాపాడుకు నేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.కోనరావుపేట మండలంలో ఈ యాసంగి సీజన్‌లో సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. ధర్మారం, మర్తనపేట, కొలనూర్, నాగారం, కనగర్తి, నిజామాబాద్ తదితర గ్రామాల్లో రైతులు వరి సాగు చేపట్టారు. అయితే బోరుబావుల్లో నీటి మట్టం తగ్గిపోవడంతో కొన్నిచోట్ల పంట పొలాలు ఎండిపోతున్నాయి.సాగునీటి సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సాగునీటి సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో ప్రస్తుతం వరి పంట గొలక దశలో ఉంది. ఈ సమయంలో అగ్గి తెగులు సోకడంతో వరి గొలకలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.తెగుళ్ల నివారణ కోసం పలుమార్లు మందులు పిచికారీ చేసినా ఆశించిన ఫలితం కనిపించడం లేదని చెబుతున్నారు. మొగి పురుగు ప్రభావంతో వరి మొక్కలు తెల్లబడుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న చిరుజల్లులు, ఉరుములతో పంటలకు నష్టం కలుగుతుందేమోనన్న భయం రైతులను మరింత కలవరపెడుతోంది. ముఖ్యంగా పొట్ట దశలో ఉన్న పంటలకు వడగండ్ల వాన పడితే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. తెగుళ్లు అదుపులోకి రాకపోతే దిగుబడి తగ్గిపోవడంతో పాటు పెట్టుబడులు కూడా రాక పోవచ్చని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- పంట వేసినప్పటి నుంచే తెగుళ్లు**

**- పోట్ల పర్శరాములు (రైతు, ధర్మారం)**

ఐదు ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నానని తెలిపారు. పంట వేసినప్పటి నుంచే వివిధ రకాల తెగుళ్లు వస్తున్నాయని, ఎన్నో రకాల మందులు పిచికారీ చేసినా పంట చేతికి వచ్చే సరికి దిగుబడి ఎలా ఉంటుందో తెలియక ఆందోళనగా ఉందన్నారు.

**- మూడు సార్లు మందు కొట్టినా ఫలితం లేదు**

**- జగిడి బాపురెడ్డి (రైతు ధర్మారం)**

సమయానికి మందులు పిచికారీ చేసినప్పటికీ ప్రస్తుతం గొలక దశలో అగ్గి తెగులు సోకింద న్నారు. తెగులు నివారణకు మూడుసార్లు మందు లు చల్లినా ఆగకపోవడంతో దిగుబడి ఎలా ఉంటుందో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**- ముందస్తు జాగ్రత్తలు అవసరం**

**- హేమాజీ (ఏఈవో ధర్మారం)**

అగ్గి తెగులు నివారణకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సరైన సమయంలో తగిన మందులు పిచికారీ చేస్తే పంటను కొంతవరకు కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించి తగిన సూచనలు తీసుకోవాలని సూచించారు.

# కాలువలకు నష్టం వాటిల్లే పనులు చేస్తే కఠిన చర్యలు

## - చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు

**సూర్య రుద్రంగి**

నాగారం చెరువు కాలువలకు, తూంలకు ఎవరైన నష్టం వాటిల్లే పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలోని నాగారం చెరువులోకి నీరు వెళ్ల కుండా బిడ్జ్ వద్ద కాలువకు అడ్డుగా చెక్కలు వేయడంతో ఇరిగేషన్ అధికారుల చక్కని తొలగించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సోమవారం చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు ఇరిగేషన్ అధికారులతో కలిసి చుక్కను అడ్డుగా వేసిన తూం ప్రాంతాన్ని పరిశీ



లించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నీటి విడుదల చేస్తే గుర్తు తెలియన వక్తులు ఆదివారం రాత్రి నాగారం చెరువుకు నీరు వెళ్లే కాలువలో పైపు అడ్డుగా చెక్కలు వేశారన్నారు. కాలువకు అడ్డుగా చెక్కలు వేయడంతో కాలువ తెగిపోయి నీరు వృధాగా పోయేదన్నారు. నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలే తప్ప కాలువకు అడ్డుగా చెక్కలు వేయడం లేదా కాలువకు నష్టం కలిగే పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎస్ఐ మోతిరాం, ఎర్రం గంగనర్సయ్య, రైతులు ఉన్నారు.

# వేములవాడలో అంబరాన్నంటిన 'గ్రాండ్ ఇఫ్తార్'

## - ఒకే చోట 11 మసీదుల సంగమం - వెల్లివిరిసిన ముస్లిం సోదరభావం

**సూర్య, వేములవాడ**

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో ముస్లిం సోదరుల ఐక్యత చాటేలా 'గ్రాండ్ దావత్-ఏ-ఇఫ్తార్' వేడుక అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక హరిహర ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ విందు, పట్టణంలో మతసామరస్యానికి అద్దం పట్టింది.వేములవాడ పట్టణ మాజీ ఖాజీ, దివంగత జనాబ్ హబీబ్ ఖాన్ సాహెబ్ చూపిన సేవా మార్గాన్ని ఆయన మనవళ్లు ఎంఏ సమీర్, అసీం ఖాన్ కొనసాగిస్తున్నారు. వారి ఆధ్వర్యంలో ఆదివారం సాయం



త్రం నిర్వహించిన ఈ ఇఫ్తార్ విందుకు పట్టణంలోని 11 మసీదుల నుండి ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రోజంతా కఠిన ఉపవాసం ఉన్న భక్తులు, సాయంత్రం వేళ ఒకే చోట చేరి సామూహిక ప్రార్థనలు (దువా) నిర్వహించి విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఏ సమీర్ మాట్లాడుతూ తమ తాత ఆశయాలకు అనుగుణంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమకు లభించిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. మత పెద్దలు లోక కల్యాణం, దేశ సౌభాగ్యం, శాంతి కోసం ప్రత్యేక దువా చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.పట్టణంలోని వివిధ మసీదుల భక్తులందరూ ఒకే వేదికపైకి రావడం, ఈ గ్రాండ్ ఇఫ్తార్‌ను ప్రత్యేకంగా నిలిపింది.

### అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి అండగా ప్రభుత్వ విప్

**- రూ.4.5 లక్షల వైద్యసాయం మంజూరు..**

**- నిమ్స్‌లో చికిత్సకు ఏర్పాట్లు**

**సూర్య కోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన జోగు తరుణ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి,తరుణ్‌కు మెరుగైన వైద్య చికిత్స అందేలా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. అలాగే వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరఫున రూ.4,50,000 విలువైన ఎల్ఓసీ (రూజ)ను వెంటనే మంజూరు చేయించారు.ప్రభుత్వ విప్ చొరవతో అవసరమైన వైద్య సహాయం అందడంతో బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తక్షణ స్పందనపై గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

### స్కౌట్స్, గైడ్స్ దీక్ష స్వీకరణ కార్యక్రమం

**సూర్య సిరిసిల్ల టౌన్**



బాలికల జిల్లా పరిషత్ సిరిసిల్ల ఉన్నత పాఠశాలలో స్కౌట్స్,గైడ్స్ దీక్ష స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద మాట్లాడుతూ స్కౌట్స్,గైడ్స్ దీక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశము విద్యార్థులలో దేశభక్తి,క్రమశిక్షణ,సేవా భావం, ప్రకృతి,మానవుల పట్ల సేవా భావంవంటి లక్షణాలు పెంపొందించుకోవడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి నుంచి సంద్రవాగు వరకు నిర్మించే రోడ్డు నిర్మాణానికి సోమవారం తంగళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యవర్గం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. పేదల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. గ్రామాలు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం, వార్డు సభ్యులు సంతోష్, కీర్తన, శ్రీధర్, హనుమండ్లు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

### హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- తాహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకుల ధర్నా**

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడ రమేష్**

**సూర్య గంభీరావుపేట**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని తహసిల్దార్ మారుతీ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోడె రమేష్ మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేలు, గ్యాస్ సబ్సిడీ, గృహజ్యోతి, ఇందిరమ్మ బిల్లుల చెల్లింపులలో పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ కృష్ణ కాంతు యాదవ్ దుర్గేష్ ఆంజనేయులు దేవయ్య రవీందర్ నాయక్ నర్సింలు ఎల్లం తదితర నాయకులు పాల్గొన్నారు.

### ధర్మారంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామంలో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.12 లక్షలు నిధులు మంజూరయ్యాయి.ఈ నిధులతో చేపడుతున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మిర్యాల్‌కార్ బాలాజీ, కాంగ్రెస్ మండల అధ్యక్షు డు షేక్ ఫిరోజ్ పాషా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మాణం జరగడం ద్వారా చిన్నారులు, మహిళలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో నటరాజు, ఎంఈఓ మురళీ నాయక్,సర్పంచ్ దేవరాజ్, ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగలి వెంకన్న,గ్రామ శాఖ అధ్యక్షుడు అతికం శ్రీనివాస్ గౌడ్, కొలనూర్ ప్యాక్స్ మాజీ డైరెక్టర్ ఇప్ప రాములు, వార్డ్ సభ్యులు నక్క పర్శరాములు,ఐసిడిఎస్‌సూపర్వైజర్ కనుకమ్మ, అంగన్వా డీ టీచర్ రమాదేవి,నాయకులు జాప నాగయ్య, బోనాల రఘు,హరీష్, సురేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

## - వీణవంకలో బిజెపి ఆందోళన

**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని బిజెపి నాయకులు ధ్వజమెత్తారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రా రావు ఆదేశాల మేరకు వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ?ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలని, రైతు



భరోసా, కౌలు రైతులకు రూ. 12,000 తక్షణమే చెల్లించాలని కోరారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2,500, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కూటీల పంపిణీని త్వరగా చేపట్టాలన్నారు. స్థానిక కాల్వల ప్రాజెక్ట్ గండి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి, సాగు, తాగునీటి ఎద్దడిని నివారించాలని డిమాండ్ చేశారు. మండలంలో పగటి పూట ఇసుక లారీలు తిరగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లారీలకు కేవలం రాత్రి సమయాల్లోనే అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సమ్మిరెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, మాజీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, ముత్యాల రవీందర్, పెద్ది మల్లారెడ్డి, దాసరి భాస్కర్, ఎలాగంటి శ్రీనివాస్, బాగోని సదానందం, ఎల్లా గౌడ్, మారం తిరుపతి రెడ్డి, అప్పని కొమురయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనవాసాల్లో పర్మినేంట్ క్రికెట్ కోర్టులను తొలగించండి

**సూర్య కరీంనగర్**



కరీంనగరంలోని 5వ వార్డు రజ్విచమన్ ప్రాంతంలో క్రిక్ ఫిల్డ్ మరియు క్రిక్ ఫిల్డ్ (ప్రిమియం) పేర్లతో ఇండ్ల మధ్య పర్మినేంట్ క్రికెట్ కోర్టులు ఏర్పాటు చేసి జనవాసాల్లో అర్ధరాత్రి, ఉదయం, పగలు అనే తేడా లేకుండా క్రికెట్ ఆడుతుతూ కాలనీవాసులకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో కూడా పెద్ద ఎత్తున యువకులు కేరింతలు చేస్తూ, అరుపులు, కేకలు వేస్తు క్రికెట్ ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రుల్లో క్రికెట్ ఆడటం వల్ల నిద్రలు లేక చుట్టూపక్కల వారికి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇండ్లలోని ముసలి, పిల్లలు, పెద్దవారికి, రోగస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, నిర్వహకులకు ఎన్ని సార్లు చెప్పిన స్పందించడం లేదని వాపో యారు. ప్రజ అభిప్రాయ మేరకు క్రికెట్ కోర్టులను పూర్తిగా తొలగించా ల్సిందిగా జిల్లా కలెక్టర్, మున్సిపాలిటీ కమిషనర్ కు ప్రజావాణి లో భాగం గా ఫిర్యాదు చేశారు. తక్షణమే అధికారులు స్పందించి వీటిని తొలగిం చాలని బాధితులు, కాలనీవాసులం కోరుతున్నారు.

# కోటా పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

## - జనసేన పార్టీ జిల్లా నాయకుడు కాస రాజు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లాలోని రేకుర్తిలో అనుమతి లేకుండా కోటా పబ్లిక్ స్కూల్ పేరుతో విద్యార్థులను మోసం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని జనసేన పార్టీ జిల్లా నాయకుడు కాస రాజు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.జిల్లా విద్యాశాఖాధికారి లేఖ ప్రకారం కరీంనగర్‌లో కోటా పబ్లిక్ స్కూల్ అనే విద్యాసంస్థ విద్యాశాఖ రికార్డుల్లో లేదని పేర్కొన్నారు. అయినప్పటికీ స్కూల్ పేరుతో భారీగా ప్రచారం చేస్తూ అడ్మిషన్లు తీసుకుని తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తెలిపారు.అదేవిధంగా ఫైర్ సేఫ్టీ అనుమతి, పార్కింగ్ సదుపాయాలు లేకపోయినా స్కూల్ నిర్వహిస్తున్నారని, లక్ష నుంచి రెండు లక్షల రూపాయల వరకు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఒకే భవనంలో కోటా పబ్లిక్ స్కూల్, కోటా ఇన్‌స్టిట్యూట్ పేరుతో విద్యాసంస్థలు నడుపుతున్న విషయాన్ని అధికారులు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# 59వ డివిజన్‌లో రంజాన్ 'ఈద్ కా తోఫా' పంపిణీ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని ముకురం పూర్‌లోని 59వ డివిజన్ కార్యాల యంలో మొహమ్మద్ మజీద్ అలీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న రంజాన్ ఈద్ కా తోఫాలను నిరుపేద మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది మహిళలకు ప్రభుత్వం అందించిన గిఫ్ట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు పున్నం ప్రభాకర్, కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, మైనారిటీ మంత్రి అజారుద్దీన్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నందిని సిద్ధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

## - అభినందనలు తెలిపిన కవులు

**సూర్య కరీంనగర్**






కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు--2025 ప్రముఖ తెలంగాణ కవి, రచయిత నందిని సిద్ధారెడ్డి "అనిమేష" కవితా సంపుటికి దక్కినందుకు కరీంనగర్ కవులు, రచయితలు అభినందనలు తెలిపారు.కరోనా కాలంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభం, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను హృద్యంగా ప్రతిబింబించిన ఈ దీర్ఘ కవితా సంపుటికి అవార్డు రావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి శంకర్ ప్రసాద్, గుర్రాల మాధవ్, నీలగిరి అనిత, గంగుల శ్రీకర్, వినీత్ కాష్యప్, బొమ్మకంటి కిషన్ తదితరులు నందిని సిద్ధారెడ్డిని అభినందించారు.

# రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ మహమ్మద్ అమీర్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. అంబేద్కర్ నగర్ 27వ డివిజన్‌లో అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అమీర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రంజాన్ కిట్లను అందించడం ముస్లిం సోదరులకు ఆనందదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహ్మాన్, కలీం, మనోజ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో విద్యకు 15% నిధులు కేటాయించాలి

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయించాలని బీజేవైఎం నాయకులు, న్యాయవాది నక్క ప్రమోద్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విద్యారంగ అభివృద్ధికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.యువ న్యాయవాదులకు నెలకు రూ.5,000 గౌరవ భృతి, ప్రత్యేక శిక్షణ, బార్ కౌన్సిల్‌కు ప్రతి సంవత్సరం రూ.100 కోట్ల నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరత సమస్యలను పరిష్కరించేందుకు తగిన నిధులు కేటాయించడం అవసరమని తెలిపారు.అలాగే అర్బన్ నక్సలైట్ల ప్రభావంతో రూపొందిన విద్యా కమిషన్ నివేదికను ప్రభుత్వం బహిష్కరించి, జాతీయ విద్యా విధానాన్ని తెలంగాణలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని నక్క ప్రమోద్ కోరారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి

**సూర్య కరీంనగర్**




కరీంనగర్‌లో ఏబీవీపీ (ABVP) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో రాష్ట్ర బడ్జెట్ 2026--27లో విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మల్యాల రాకేష్, పూసాల విష్ణు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతులు, బోధన సిబ్బంది కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే చెల్లించి, హాస్టళ్లలో మెరుగైన సదుపాయాలు కల్పించాలని కోరారు.రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అశ్విని, నిత్య శ్రీ, మురళి, ఆకాష్, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు బోగస్

## - బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నీకేష్

**సూర్య గన్నేరువరం**



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు కాకపోవడం ప్రజలను మోసం చేయడమేనని బీజేపీ గన్నేరువరం మండల అధ్యక్షుడు తిప్పర్తి నీకేష్ విమర్శించారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం గన్నేరువరం మండల బీజేపీ నాయకులు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నీకేష్ మాట్లాడుతూ రెండున్నరేళ్లు గడిచినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోయిందన్నారు. మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, పెన్షన్లు, గృహజ్యోతి, యువ వికాస వంటి పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజల హక్కుల కోసం బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, ఏలేటి చంద్రారెడ్డి, విలాసాగరం రామ చంద్రం, మచ్చ బాలరాజు, బండి తిరుపతి, మచ్చ మురళీకృష్ణ, అటికం రామచంద్రం, గాలి పెల్లి శంకర్, దొగ్గలి జగన్, కాంతల రాజిరెడ్డి, గొట్టే రవి, చుక్కల లక్ష్మయ్య, బూట్ల సంపత్, మద్దూరి మహేందర్, చుక్కల స్వామి, కూన ప్రశాంత్, దానవేణు ప్రశాంత్, ఏలేటి సత్యంరెడ్డి, కాట్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధరలు పెంపుపై సిపిఐ నాయకులు నిరసన

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ ధరలు పెంపు పై సిపిఐ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు గన్నేరు వరం మండల కేంద్రంలో నిరసన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ రెండు దేశాలు ఇరాన్ పై దాడులు కొనసాగిస్తున్న ఈ నేపథ్యంలో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించలని కేంద్రం ప్రభుత్వం న్ని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సిపిఐ నాయకులు నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతలా అంజిరెడ్డి మండల సహాయ కార్యదర్శులు పిప్పల కనుకయ్య కూన మల్లయ్య గన్నేరువారం గ్రామ శాఖ కార్యదర్శి బొమ్మకంటి అంజయ్య చారి మండల నాయకులు ఎండీ నయ్యిం రాపోలు రాజమల్లు చొక్కాల శ్రీనివాస్ సామ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి స్టేజ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న టాటా పంచ్ కారు రోడ్డు క్రాస్ చేస్తున్న బైక్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న గుండ్లపల్లి గ్రామానికి చెందిన కొమ్ము రాజ్‌కుమార్ (26) తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో వ్యక్తి శ్రీకాంత్‌కు గాయాలయ్యాయి.ఈ ఘటనపై మృతుడి పెద్దమ్మ కుమారుడు వేల్పుల తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ మల్లోజుల అన్వేష్‌పై అజాగ్రత్తగా, అతివేగంగా వాహనం నడిపినందుకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు గన్నేరువరం ఎస్సై తెలిపారు.

# ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిజెపి**



**సూర్య, హుజురాబాద్**

ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను నిరసన తెలిపి తహ శీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అంద జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు పూర్తిగా అమలు కాలేదు అన్నారు. ఆశలు పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికి అమలు కాలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఇప్పటికి పెన్షన్లు మంజూరు కాలేదన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడానికి, పర్యావరణాన్ని కాపాడడానికి హుజురాబాద్ లో ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సి లర్లు తూర్పాటి లక్ష్మీ దుర్గ, కొలుగూరి సుమలత, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, గంగిశెట్టి రాజు, నరాల రాజశేఖర్, కొలిపాక శ్రీనివాస్, తిప్పబత్తిని రాజు, యాంసాని శశిధర్, అనురాగ్, రోహిత్, గొట్టె రవి, బొరగాల సారయ్య, వెంకటేష్, ఎర్ర శ్రీధర్, రాకేష్, వెంకటేష్, సందీప్, రాజు, అజయ్, శివ, కృష్ణ, రాజశేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వంపై గ్యాస్ సిలిండర్ మంటలు

**- గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని డిమాండ్**
**- ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ బాబు దాడులను ఖండించాలి**
**- సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో సిలిండర్లతో ధర్నా, రాస్తారోకో**



**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఇరాన్పై అమెరికా ముద్దాడులను కేంద్ర బీజే ఖండించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అంతే స్వామి సిపిఐ మండల కార్యదర్శి నాగిని లక్ష్మారెడ్డిలు, సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని,గ్యాస్ కృత్రిమ కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ కాళీ సిలిండర్ లతో ధర్నా,రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ బాంబు దాడులను తీవ్రంగా ఖండిస్తూ,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యం వల్ల పెరిగిన వంటగ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో గ్యాస్ సరఫరా తగ్గి, ధరలు సామాన్యుడికి భారంగా మారాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను తక్షణమే ఆపాలని,యుద్ధ వాతావరణం పేరుతో కేంద్రం పెట్రోలియం ఉత్పత్తులు,గ్యాస్ ధరలను విపరీతంగా పెంచు తుందని మండిపడ్డారు.గ్యాస్ కొరతను నివారిం చి, పాత ధరలకే సిలిండర్లను అందించాలని డిమాండ్ చేశారు.అంతర్జాతీయ పరిణామాలను అంచనా వేయడంలో కేంద్రం బీజేపీ ప్రభుత్వం విఫలమైందని సిపిఐ నాయకులు విమర్శించారు. రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా గ్యాస్ గోదాముల వద్ద ప్రజలు క్యూలో ఉంటూ నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. హోటల్,హాస్టల్లో గ్యాస్ లేక నానా ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు.యుద్దలతో ప్రాణ నష్టం జరుగు తుందని,దీంతో సామాన్యుడు పై పెనుబారం పడుతుందని చెప్పారు.సిపిఐ నాయకులు రోడ్డుపై రాస్తారోకో చేయడంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. చిగురుమామిడి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని సిపిఐ నాయకులతో మాట్లాడి రాస్తారోకోను విరమిం పజేశారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ గోలి బాపురెడ్డి,మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య,నాయకులు గూడెం లక్ష్మి, అందే చిన్నస్వామి,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మావు రపు రాజు,గందె కొమురయ్య,కయ్యం తిరుపతి, ఉస్మాన్ పాషా,అనువోజు జనర్దన్,నేరెళ్ల మొండ య్య, కోతి కనుకయ్య,చందబోయిన కనుకయ్య, మ్యాదరి పోచయ్య, వంగ మల్లయ్య పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాల్వల ప్రాజెక్ట్ మత్తడి మరమ్మత్తుల కోసం రేపు జాగృతి ధర్నా

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లాలోని కాల్వల ప్రాజెక్ట్ మత్తడికి వెంటనే మర మ్మత్తులు చేపట్టా లని డిమాండ్ చేస్తూ రేపు తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎల్.ఎం.డి కాలనీలోని ఇరిగేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ తెలిపారు. సోమవారం జరిగిన జిల్లా స్థాయి నాయకుల సమావేశంలో జిల్లాలోని పలు ప్రజా సమస్యలపై చర్చించి క్షేత్రస్థాయిలో పోరాటాలు చేపట్టాలని నిర్ణయిం చారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ మానకొండూర్, హుజురాబాద్ నియోజకవర్గాల్లోని శంకరపట్నం, వీణవంక మండలాలకు ఉపయోగపడే కాల్వల ప్రాజెక్ట్ మత్తడి కొట్టుకుపోయి మూడు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం మరమ్మత్తులు చేయలేదని విమర్శించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 15-20 గ్రామాల రైతులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, మహిళ అధ్యక్షురాలు అక్కం శివరాణి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, అదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, బుడిగె పర్శారం గౌడ్, రంగరవేణి లక్ష్మణ్, బసవేణి రాజేందర్, గర్శకుర్తి విద్యాసాగర్, గాడిచర్ల కొమరయ్య, జంగ అపర్ణ, యండి సల్మా, బశెట్టి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ మెలకువలపై అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల పరిధిలోని బొంతుపల్లి గ్రామంలో సోమవారం ఏటిఎంఏ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ మెలకువలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత, శాస్త్రవేత్తలు, స్థానిక ప్రజాప్రతి నిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడిఏ సునీత మాట్లాడుతూ... రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు. తద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. కెవికె శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... వరి కోతల అనంతరం పొలాల్లో కొయ్యాకాళ్లను తగులబెట్టవద్దని, వాటిని భూమిలోనే కలియదున్నడం ద్వారా భూమికి సహజ సిద్ధమైన బలం చేకూరుతుందని రైతులకు వివరించారు. ?ఈ సదస్సులో వ్యవసాయ అధికారి గణేష్, ఇఫ్కో ప్రతినిధి బాలాజీ, ఏఈఓ శ్రావణ్, గ్రామ సర్పంచ్ బావు సంపత్, ఉప సర్పంచ్ చదువు నర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి, బావు నాగయ్య, బోయిన కిష్టయ్య పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొని సలహాలు, సూచనలు స్వీకరించారు.

## డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో యువత ముందుండాలి

**- మాజీ ఎమ్మెల్యే ట్రినిటీ విద్యాసంస్థల చైర్మెన్ దాసరి మనోహర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (DYFI) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి, ఇతర చెడు వ్యసనాలపై అవగాహన కల్పించేందుకు ప్రచురించిన కరపత్రాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకునే వయస్సులో విద్యా ర్థులు చెడు అలవాట్లకు లోనుకాకుండా తమ లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి యువతను సరైన దారిలో నడిపించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వంటి సమస్యలపై అవగాహన కల్పించేందుకు DYFI జిల్లా కమిటీ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఇటు వంటి కార్యక్రమాలు విద్యార్థులు, యువతలో చైతన్యం తీసుకువచ్చి సమా జాన్ని చెడు వ్యసనాల నుండి కాపాడడంలో సహాయపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ సహాయ కార్యదర్శి అరవింద్.అశోక్ నాయకులు, ప్రకాష్, నవీన్,మహేష్ పాల్గొన్నారు.

## రంజాన్ ఏర్పాట్లను పరిశీలించిన చైర్ పర్సన్

**సూర్య, హుజురాబాద్**



రంజాన్ పండుగను పురస్కరించుకొని నాలుగో వార్డులోని మసీదు వద్ద ఏర్పా ట్లను సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని సందర్శించి పరిశీలించారు. పలు సూచనలు, సలహాలు మున్సి పల్ సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, ఎండి. షాదిక్, ఖదీర్, ఇమ్రాన్, అజ్జు, సలీం, సమీర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డా. పడాల తిరుపతికి "బెస్ట్ ఇండియన్ గోల్డెన్ పర్సనాలిటీ అవార్డు"

**సూర్య కరీంనగర్**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఆటోనమస్) కరీంనగర్ బోటనీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పడాల తిరుపతి గారికి ఫ్రెండ్షిప్ ఫోరం, న్యూఢిల్లీ ప్రకటించిన "బెస్ట్ ఇండియన్ గోల్డెన్ పర్సనాలిటీ అవార్డు" లభించింది. ఈ సందర్భంగా కళాశాలలో బోటనీ విభాగాధిపతి ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్, మైక్రోబయాలజీ విభాగాధిపతి డా. రౌతు రాధాకృష్ణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డా. పడాల తిరుపతి విద్యా రంగంలో విశిష్ట సేవలతో పాటు విద్యార్థులకు ఉచిత కోచింగ్, వెబినార్లు నిర్వహించడం మరియు చీూా కార్యక్రమాల ద్వారా సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటున్నారని ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.ఎం.డి. థేర్ హుస్సేన్, కె. కళా జ్యోతి, డా.బుంగా తిరుపతి, ఎం.డి. తాజుద్దీన్, ఎ.స్వరూపా రాణి తది తరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన కర్రసత్య ప్రసన్నవెంకట్రామిరెడ్డి

**సూర్య రామడుగు**



మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని సోమ వారం జగిత్యాల ఇందిరా భవన్‌లో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీలోని పలు అంశాలపై వీరితో చర్చించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యుద్ధం సాకుతో నిత్యవసర వస్తువులపై కొరత సృష్టిస్తున్న వ్యాపారులు.

## - అవకాశంగా మార్చుకున్న వ్యాపారులు - ఆకాశాన్నంటిన నిత్యవసర వస్తువుల ధరలు.

## - సామాన్య ప్రజలు విలవిల...

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ వార్త. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధ ఉద్రిక్తల నేపథ్యంలో ఇరాన్ ప్రాంతంలో ఏర్పడుతున్న పరిస్థితులను కారణాలు చూపుతూ కొంతమంది వ్యాపారులు నిత్యవసర వస్తువులపై కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. యుద్ధ పరిస్థితుల కారణంగా సరఫరా తగ్గుతుందని ప్రచారం చేస్తూ, నిత్యవసర వస్తువులు బియ్యం, పప్పు, వంట నూనెలు గోదాముల్లో నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణ లు వినిపిస్తున్నా యి. ఇదే అదనుగా భావించి నిత్యవసర వస్తువులలో ముఖ్యమైన నూనె ధరలను అమాంతం పెంచడంతో నూనెల ధరలు కాగిపోతున్నాయి. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులలో గాని నూనె సరఫరాలో కానీ ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్తున్నప్పటికీ నూనె విక్రయ వ్యాపారులు మాత్రం కృత్రిమ కొరతను సృష్టించి మంచినూనెలు, పామాయిల్, బ్రాండెడ్ ఆయిల్ ధరలను పెంచి అమ్ముతున్నారు. గతంలో ఉన్న ధరలకు ప్రస్తుతం



ఉన్న ధరలు చూస్తే ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. యుద్ధం జరుగుతున్నందున ధరలు పెరుగుతాయనే భావంతో నూనె ప్యాకెట్లు ఎక్కువగా కొనాలని తప్పనిసరి పరిస్థితుల్లో షాపుల వద్దకు ప్రజలు వెళ్తున్నారు. దీనిని అదునుగా తీసుకొని వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచుకున్నారు. ఏం కొనడమో ఏం తినడమో అర్థం కాక ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారు. ప్రతి హోల్సేల్ వ్యాపారి వద్ద 2 నెలల నుండి 3 నెలల కు సరిపడా స్టాకు ఉంటుంది. అలాంటప్పుడు యుద్ధం 15 రోజుల నుండి జరుగుతుంటే స్టాక్ ఎందుకు అయిపోతుంది...? ధరలు ఎలా పెరుగుతాయి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతిరోజు కాయ కష్టం చేసి సంపాదించిన డబ్బు అధిక ధరల వల్ల ఖర్చులకు సరిపోవడంలేదని సామాన్య ప్రజలు వాపోతున్నారు. కొంతమంది వ్యాపారుల లాభార్జన కోసం సరఫరా తగ్గించడం వల్ల ధరలు అమాంతం పెరిగాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధాన్ని సాకుగా చూపి సామాన్యులపై అదనపు భారం మోపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సంబంధిత అధికారుల నిర్లక్ష్యం. వ్యాపారులు తమ లాభాల కోసం కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు వస్తువులను అమ్మిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో వారు ధరలను పెంచుతున్నారు. ఇప్పటికైనా కఠిన పర్యవేక్షణ చేపట్టి అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టండి..

## - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా - సమస్యలు ఆలకించి..బాధితులకు భరోసా నింపి..

## - సత్వర పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ఆదేశం.. - సరికొత్తగా ప్రజావాణి కార్యక్రమం..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సమస్యల పరిష్కారం కోసం ఎంతో దూరం నుంచి ప్రజావాణికి వచ్చి విన్నవించే బాధితులకు అధికారులు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి టాప్ ప్రయారిటీ ఇవ్వాలని సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ వినతి పత్రాలను స్వీకరించారు. బాధితులు చెప్పిన సమస్యలను ఆలకించారు.. వెంటనే పరిష్కారం





అయ్యే దరఖాస్తులపై సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమయం తీసుకునే దరఖాస్తులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. దరఖాస్తులను ఓపిగ్గా పరిశీలిస్తూ సమస్యలు ఆలకిస్తూ బాధితుల్లో జిల్లా కలెక్టర్ భరోసా నింపారు. వృద్ధులు దివ్యాంగుల వద్దకే కలెక్టర్ స్వయంగా వెళ్లి దరఖాస్తులను స్వీకరించారు. వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 290 దరఖాస్తులు వచ్చాయి. ఇటీవల బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని సరికొత్తగా నిర్వహిస్తున్నారు. ప్రజావాణి దరఖాస్తులపై అధికారులకు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్ హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కరాటే బ్లాక్ బెల్ట్ మాస్టర్ రమేష్ కు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ కరాటే బ్లాక్ బెల్ట్ మాస్టర్ ఇందుర్తి రమేష్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. కరీంనగర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు జరగగా అందులో కరాటే లో ప్రతిభ చూపిన, కరాటే లో విశేష సేవలు అందించిన కరాటే మాస్టర్లకు సన్మానం నిర్వహించారు. ఇందులో భాగంగా 40 సంవత్సరాలుగా ఒకినవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో కరాటే నేర్చుకొని బ్లాక్ బెల్ట్ సాధించి ఎన్నో వందల మంది కి కరాటే, నాన్ చాక్ లు నేర్పి, వారిలో ఆత్మస్థైర్యం నింపి కరాటే కు సేవలు అందించిన హుజురాబాద్ బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ ఇందుర్తి రమేష్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి,"షిహాన్" సంపత్ కుమార్, వసంత్ కుమార్, పలువురు కరాటే మాస్టర్లు పాల్గొన్నారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ... బాల్యం నుండి కరాటే పై మక్కువతో కరాటే మాస్టర్ సంపత్ కుమార్ వద్ద కరాటే నేర్చుకున్నానని, 1987లో బ్లాక్ బెల్ట్ సాధించి, గత 40 ఏళ్లుగా హుజురాబాద్ ప్రాంతంలో ఎంతో మంది విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చానని అన్నారు. జిల్లా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అనేక బహుమతులు గెలుచుకున్నట్లు తెలిపారు. 2010లో అత్యంత ప్రతిష్టాత్మకమైన మాజీ ప్రధాని పివి నరసింహా రావు "లైఫ్ టైం అఛీవ్ మెంట్ అవార్డు" తీసుకున్నానని, జాతీయ, రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు రమేష్ కుమార్ రిఫరీగా, జడ్జిగా వ్యవహరించానని అన్నారు. కరాటే రమేష్ గా పేరు పొందిన ఆయన ఘన సత్కారం పొందడం పట్ల మాజీ రాజ్యసభ సభ్యులు, కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, మాజీ ఎమ్మెల్యే, కిట్స్ సెక్రటరీ, కరస్పాండెంట్ సతీష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్, ఏసిపి వాసంశెట్టి మాధవి, మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్, మాజీ సర్పంచ్ ప్రతాప శ్రీనివాస్, బింగి శ్రీధర్ తదితరులు అభినందించారు.

## మల్లాపూర్ రామాలయ సేవలో భాగస్వాములైన నూతన ధర్మకర్తలు

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ ఆధ్యాత్మిక సేవలను, అభివృద్ధి కార్యక్రమాలను మరింత ఉధృతంగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కమిటీకి శాశ్వత ధర్మకర్తలుగా గోస్కుల చంద్రమోహన్ సుమలత దంపతులు వ్యవహరించనున్నారు.గౌరవ అధ్యక్షులుగా మామిడి మమత, సతీష్ ఎన్నికయ్యారు. కమిటీ అధ్యక్షుడిగా కొండా శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టగా, ఉపాధ్యక్షులుగా బత్తిని సంపత్, తాళ్లపెల్లి నందకిశోర్ నియమితులయ్యారు.ప్రధాన కార్యదర్శిగా అనంతుల స్వామి, సహాయ కార్యదర్శిగా కర్నెబత్తుల మనోహర్,కోశాధికారిగా బోనాల వీరస్వామి, సహాయ కోశాధికారిగా మోకాళ్ళ రాములు,కార్యవర్గ సభ్యులుగా పల్లె సాయి మారుతి, కండె అజయ్, చెలిమల శ్రీనివాస్, గౌడ కుమారస్వామి, పాశం శ్రీనివాస్, గోస్కుల గోపి మరియు కండె అజయ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ.. స్వామివారి కృపతో ధర్మ ప్రచారంలోనూ, సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గానికి గ్రామస్తులు, భక్తులు అభినందనలు తెలియజేశారు.

## పట్టణ అభివృద్ధి కి అందరూ సహకరించాలి

### - మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్

**సూర్య, రాయికల్**




రాయికల్ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ ఖడ్గం రవీందర్ అన్నారు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశం మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు తమ వార్డులోని పలు సమస్యలను పరిష్కరించాలని వార్డులో నెలకొన్న మురికి కాలువల అలాగే సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. పట్టణంలో మంచినీటి కొరత లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కౌన్సిలర్లు కోరారు.ఈ సందర్భంగా 12 అంశాలకు గాను 11 అంశాలకు సభ్యులు ఏకగ్రీవ తీర్మానము చేశారు. అలాగే చైర్మన్ 3 అంశాలను ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు మున్సిపల్ వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి,కౌన్సిలర్లు కల్లెడ ధర్మపురి,పురె శ్రీధర్,కునారపు మానస,వేముల మౌనిక,తోపారపు ప్రశాంతి,బత్తిని మహేశ్వరీ, మచ్చ గంగా లక్ష్మి,రాకేష్ నాయక్, పల్లికొండ గంగాధర్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 420 కాంగ్రెస్ ను గద్దె దించుదాం

### - బీజేపీ మండల అధ్యక్షుడు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాష్ట్రంలో 420 కాంగ్రెస్ ను గద్దె దించుదామని కమాన్ పూర్ బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సతీష్ అన్నారు. మంథని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి పెద్దపల్లి మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు కమాన్ పూర్ తహసీల్దార్ కి వినతి పత్రం అందచేశారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రైతులు మరియు పేద ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకపోవడం బాధాకరమని తెలిపారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చిందని, కానీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులకు ఇప్పటివరకు మూడు పంటలు పూర్తయిన రైతు బంధు ఇవ్వకపోవడం, రైతులకు ప్రకటించిన బోనస్ డబ్బులు చెల్లించకపోవడం, రైతుల రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయకపోవడం, వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు పెంచుతామని చెప్పి పెంచకపోవడం ప్రజలను నిరాశకు గురి చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించకపోతే రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చ గిరి రాము, సీనియర్ నాయకులు మట్ట శంకర్, జంగపల్లి అజయ్, బర్ల సదానందం, మట్ట మల్లేష్, రామస్వామి, పిల్లి చంద్రయ్య, మండల సంతోష్, ఇరువురాళ్ల బాను, బుట్టి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 17 మార్చి 2026



# రంజాన్ సందర్భంగా ఈద్గాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

**- నగర మేయర్ మహంకాళి స్వామి**

**సూర్య-గోదావరిఖని**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు ప్రార్థనలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా ఈద్గాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి ఫోర్ ఇంక్లయిన్ ఈద్గాను ఆయన సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఈద్గా వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈద్గా ప్రాంగణంలో శు



భ్రత, తాగునీటి సదుపాయం, లైటింగ్, పారిశుధ్య ఏర్పాట్లు, పార్కింగ్ వంటి సౌకర్యాలను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రంజాన్ పవిత్ర మాసం ముస్లింలకు అత్యంత ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగినదని, ఈ సందర్భంగా వారు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించుకునేలా ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎల్లప్పుడూ మైనార్టీ సోదర సోదరీమణుల అభ్యున్నతికి కట్టుబడి ఉంటారని, వారి సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. అదే విధంగా రామగుండం నియోజకవర్గంలోని అన్ని ఈద్గాల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని మేయర్ తెలిపారు.

# సైబర్ మోసాలు, రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన

**సూర్య - పెద్దపల్లి రూరల్**

గ్రామీణ ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి నేరాలను నివారించేందుకు పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేశ్ ఆధ్వర్యంలో రాంపల్లి గ్రామంలో సైబర్ మోసాలు,రోడ్డు భద్రత మరియు రాష్ & నెగ్లిజెంట్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఐ మాట్లాడుతూ ప్రజలు పోలీసులతో సహకరిస్తూ చట్టాలను పాటిస్తే నేరాలను సమర్థవంతంగా తగ్గించవచ్చని తెలిపారు. గ్రామస్థులకు సైబర్ నేరాల నుండి ఎలా జాగ్రత్తపడాలి, అనుమానాస్పద ఫోన్ కాల్స్, ఓటీపీలు,



లింకులు ఇతరులతో పంచుకోకూడదని వివరించారు. అదే విధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించడం, హెల్మెట్ వినియోగం, అతివేగం మరియు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. గ్రామంలో మద్యపానం నిషేధం అమలు చేయాలని, బెల్ట్ షాపులు నిర్వహించకూడదని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామ అభివృద్ధి మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని పోలీసులు అభినందించారు. రాంపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాలు కూడా మద్యపాన నిషేధం అమలు చేయడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచ్ సంపత్ రావు, కార్యదర్శి సోనియా, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు లేకుండా చూసుకోండి

**- జీఎంలు సుంకర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



2025-26 ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, అకౌంటింగ్ పరంగా పెండింగ్ ఉన్న బిల్లులను త్వరితగతిన పూర్తి చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు అన్నారు. సోమవారం జీఎం కార్యాలయం నందు నిర్వహించిన సమీక్ష సమావేశానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిజిఎం (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్) సీ.జే.సురేఖ అకౌంట్స్ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పెండింగ్‌లో ఉన్న బిల్లులు, చేయవలసిన పనులను వివిధ గనుల, విభాగాల అధిపతులకు, అధికారులకు, ఉద్యోగులకు వివరించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగియడానికి కొద్దిరోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని అకౌంట్స్, రికవరీలు, మొదలగునవి సరిచూసుకొని పెండింగ్ లేకుండా పూర్తిచేయాలని, వివిధ గనుల, విభాగాల నుంచి పంపించవలసిన బిల్లులను, సమాచారాన్ని త్వరగా పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం బండి సత్య నారాయణ, ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి పాంటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వరరావు, రాజేంద్ర కుమార్, జనార్దన్ రెడ్డి, సుదర్శనం, ఐలయ్య, షబ్బీరుద్దీన్, ఉదయ్ భాస్కర్, చంద్ర శేఖర్, పాపయ్యతో పాటు ఇతర వివిధ గనుల, విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులకు రూరల్ స్పోర్ట్స్ మీట్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం, తెలంగాణ ఎన్టీపీసీ ప్రాజెక్ట్ పరిసర నాలుగు మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడం, క్రీడాస్ఫూర్తి పెంపొందించడం లక్ష్యంగా ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో రూరల్ స్పోర్ట్స్ మీట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. రామగుండం, కమాన్‌పూర్, అంతర్గాం, పాలకుర్తి మండలాలకు చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థుల కోసం రూరల్ స్పోర్ట్స్ మీట్ ఇక్కడి ఎన్టీపీసీ టిటిఎస్‌లోని జడ్పీ హైస్కూల్ లో ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో నాలుగు మండలాలకు చెందిన మొత్తం 21 ప్రభుత్వ హైస్కూల్‌లు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వాలీబాల్, ఖో-ఖో వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, జట్టు భావన, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ (ఓఅండ్ఎం) ముకుల్ రాయ్, హెచ్‌ఆర్ విభాగం ఉన్నతాధికారి బిజోయ్ కుమార్ సిక్దార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్) ప్రవీణ్.కె.చౌధరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదనంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధికారులు, ఎన్టీపిసి సిఎస్ఆర్ బృంద సభ్యులు, ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ క్రీడా వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ రూరల్ స్పోర్ట్స్ మీట్ మంచి వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.



## మున్సిపల్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సప్తవర్ణం ప్రసాద్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సప్తవర్ణం ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమాని ప్రసాద్ సోమవారం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అభివృద్ధిలో చైర్మన్ చూపిస్తున్న చొరవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## నేడు బాలల హక్కులపై అవగాహన సదస్సు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం.చందన హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బాలల హక్కులు, పరిరక్షణపై సదస్సులో వివరించనున్నారని, పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నర్సాపూర్ గ్రామంలో చెత్త బండ్లు, సైకిల్ రిక్షాలను ప్రారంభించిన సర్పంచ్

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయతీలో స్వచ్ఛ గ్రామం లక్ష్యంగా చెత్త సేకరణ కోసం కొత్తగా తీసుకొచ్చిన చెత్త బండ్లు,సైకిల్ రిక్షాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఇంటి నుండి చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి చెత్త బండ్లలో వేయాలని గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగు పరచడానికి గ్రామపంచాయతీ తరఫున ఈ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్నారని పిర్యాదు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం రంగాపూర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ప్రభుత్వ భూమిలో నుండి మట్టిని తరలిస్తున్నారని సోమవారం పలువురు గ్రామస్థులు ప్రజావాణిలో పిర్యాదు చేశారు. మైనింగ్, అటవీ శాఖల అధికారులకు పిర్యాదు చేసినట్లు గ్రామానికి చెందిన వారు తెలిపారు. అక్రమ మట్టి రవాణాను అరికట్టాలని అధికారులను కోరారు.

## సిఫారసు చేసిన మోతాదులోనే పంటలకు ఎరువులు వాడాలి

**సూర్య ధర్మారం**



రైతులు పంటలకు శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులోనే ఎరువులు వాడాలని వ్యవసాయ పరిశోధన స్థానం కూనారం హెడ్ శాస్త్రవేత్త డా. సతీష్ చంద్ర సూచించారు. ధర్మారం మండలం దొంగతుర్తి రైతు వేదికలో వ్యవసాయ శాఖ, ఆత్మ, కూనారం వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగం, వరి పంటలో చీడపీడల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సతీష్ చంద్ర మాట్లాడుతూ విచ్చలవిడిగా ఎరువులు వాడడం వల్ల పంటల్లో చీడపీడలు పెరుగుతాయని తెలిపారు. పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ ఇంచార్జ్ శ్రీనాథ్ రైతులు చీడపీడలను తట్టుకునే విత్తన రకాలు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొడారి మంగ, ఉపసర్పంచ్ రాజయ్య, ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి భాస్కర్, ఇంచార్జ్ వినీత్, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పనున్న జీవన్‌రెడ్డి..?

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

దీంతో ఆయన కాంగ్రెస్‌ను వీడే అవకాశాలపై చర్చలు మరింత వేగం పుంజుకున్నాయి. ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు మీనాక్షి నటరాజన్ సోమవారం ఉదయం జీవన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి ఆయనను సమాధానపర్చే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. అయితే ఆ ప్రయత్నాన్ని జీవన్‌రెడ్డి పెద్దగా పట్టించుకోలేదని సమాచారం. ఈ సందర్భంగా స్పందించిన జీవన్‌రెడ్డి, "నలభై



సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీతో నా ప్రయాణం కొనసాగింది. ఆ ప్రయాణానికి మీరు ఇచ్చిన బహుమతి ఇదేనా?" అంటూ ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్‌తో తన ప్రయాణం ఇక్కడితో ముగిసినట్టేనని కూడా ఆయన ఘాటుగా వ్యాఖ్యానించినట్లు సమాచారం. వరుస రాజకీయ పరిణామాల నేపథ్యంలో జీవన్‌రెడ్డి తదుపరి రాజకీయ అడుగు ఏమిటన్నది జిల్లాలో ఆసక్తిగా మారింది. ఆయన ఏ పార్టీ వైపు వెళ్లబోతున్నారు అనే దానిపై రాజకీయ వర్గాల్లో చర్చలు కొనసాగుతున్నాయి.

# మహాత్మ జ్యోతి బాపులే గురుకులాన్ని టాప్‌లో ఉంచండి..

**(మొదటి పేజి తరువాయి)**

పెడుతున్నారా.. విద్యాబోధన ఎలా ఉంది.. వసతులు సౌకర్యాలు అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అన్ని బాగున్నాయని విద్యార్థులకు సమాధానం ఇచ్చారు. అనంతరం స్టాఫ్ రూము, వాష్‌రూమ్స్ వంటగది స్టోర్ రూమ్ డార్మెటరీ గదులను పరిశీలించారు. స్టోర్ రూమ్ లో బియ్యము పప్పులు ఇతర సామాగ్రిని పర్యవేక్షించారు. సామాగ్రికి సంబంధించిన ఎక్స్పైరీ డేట్ ను తరచు చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అత్యుత్తమ విద్యను బోధించాలని మంచి ఫలితాలు సాధించేలా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా గురుకులంలో చేపట్టిన మోడ్రన్ కిచెన్ ఆధునికరణ పరులను పరిశీలించారు. గురుకులంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని వసతుల కల్పన.. మెనూ ప్రకారం భోజనం కల్పించే విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ జరపాలని సూచించారు. గురుకులంలో ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. శానిటేషన్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. గురుకులంలో కోతుల బెడద ఉందని వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ ను కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ కోతుల బెడద నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గురుకులం అభివృద్ధి.. విద్యా బోధన.. ఇతర అంశాలపై అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక గురుకుల ప్రిన్సిపాల్ సరిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హోమోసెక్స్ పేరుతో పిలిచి దాడి...

## - డబ్బులు, సెల్‌ఫోన్ లాక్కున్న ముగ్గురు అరెస్ట్

**సూర్య కరీంనగర్**

హోమోసెక్స్ కోసం పిలిచి వ్యక్తిపై దాడి చేసి డబ్బులు, సెల్‌ఫోన్ లాక్కున్న ముగ్గురు నిందితులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించి బాధితుడు రమిల్లా కృష్ణమూర్తి (38), గురుడుపేట గ్రామం, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా నివాసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం బాధితుడు తన మొబైల్‌లో "గ్రైండర్ (+తీఆఅనతీ)" యాప్ ద్వారా పరిచయం అయిన వ్యక్తి పిలుపుతో కరీంనగర్‌కు వచ్చాడు. తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ వద్ద కలిసిన వ్యక్తి బైక్‌పై తీసుకెళ్లి బొమ్మకల్ బైపాస్ వద్ద ఒంటరి ప్రదేశానికి తీసుకెళ్లి, మరో ఇద్దరితో కలిసి అతనిపై దాడి



చేసి రూ.1,500 నగదు, మొబైల్ ఫోన్ లాక్కొని బెదిరించి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టి తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒకరు మైనర్ కాగా, మిగతా ఇద్దరు సయ్యద్ అబ్బాస్ ఏ ఆర్బాస్ (సలేహనగర్ రేకుర్తి, ప్రస్తుతం కిసాన్ నగర్), మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ (కిసాన్ నగర్, ప్రస్తుతం సిటిజన్ కాలనీ, బొమ్మకల్)గా గుర్తించారు. నిందితుల వద్ద నుంచి బాధితుడి మొబైల్ ఫోన్, రూ.1,500 నగదు, మరో మూడు మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన రెండు బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించినందుకు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఏసీపీ విజయ్ కుమార్ సీఐ నిరంజన్ రెడ్డి, వారి బృందాన్ని అభినందించారు. అలాగే యువకులు తమ మొబైల్ ఫోన్లలో ఇలాంటి యాప్‌లు డౌన్‌లోడ్ చేసి మోసపోవద్దని, మొబైల్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని ఏసీపీ విజయ్ కుమార్ సూచించారు.

## సివిల్ సప్లై అధికారుల దాడులు

### - 18 సిలిండర్ లు స్వాధీనం

**సూర్య జమ్మికుంట 01**

కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం జమ్మికుంట లో సివిల్ సప్లై అధికారులు దాడులు జరిపారు డిటిసిఎస్ వసంతరావు ఫుడ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ లు డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ సిలిండర్ లు



వాడుతున్న హోటల్లు వాణిజ్య వ్యాపార కేంద్రాలపై దాడులు నిర్వహించారు 14 వ్యాపార కేంద్రాల్లో దాడులు చేసి 18 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు వాటిని సీజ్ చేసి స్థానిక భారత్ గ్యాస్ గోడౌన్ వారికి సేఫ్ కస్టడీ నిమిత్తం అప్పగించి వినియోగదారుల పైన 6ఎ కేసులు నమోదు చేసారు వాణిజ్య కేంద్రాలు హోటల్ వారు ఎవరు కూడా డొమెస్టిక్ సిలిండర్లు వాడొద్దని వారు కమర్షియల్ గ్యాస్ మాత్రమే వాడాలని హెచ్చరించారు.

## రాములోరి హుండీ ఆదాయం రూ 3,85,202

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం హుండీలను దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం లెక్కించగా 06/09/2025 నుండి నేటి వరకు అనగా 6 నెలల 10 రోజులకు గాను రూ 3,85,202 ఆదాయం వచ్చినట్లు దేవస్థాన రేనోవేషన్ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్లు ప్రకటన ద్వారా తెలియజేశారు. హుండీ లెక్కింపులో ఆలయ అర్చకులు శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ కుమార్ శర్మ, సిబ్బంది మల్లారెడ్డి, సురేందర్రావు, ప్రవీణ్, రమేష్ , రాజేందర్, జమ్మికుంటకు చెందిన శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు, ధర్మకర్తలు పరమేష్, కిరణ్, చిరంజీవి, రామ్ రెడ్డి నగేష్, గోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రాజేందర్, నారాయణరెడ్డి, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో పులి...!

**(మొదటి పేజి తరువాయి)**

గురవుతున్నారు. పులి వరుసగా పాడి పశువులపై దాడులు చేస్తూ వాటిని హతమార్చడం రైతులను మరింత కలవరపెడుతోంది. ఇటీవల రెండు రోజులుగా వరుసగా పులి దాడులు జరగడంతో రైతు లు భయంతో వణికిపోతున్నారు. శనివారం రాత్రి ఒక రైతుకు చెందిన ఆవుపై దాడి చేసి చంపిన పులి, ఆదివారం మరోసారి అదే ప్రాంతంలో దాడి చేసి మరో ఆవును హతమార్చినట్లు గ్రామ స్తులు తెలిపారు. పులి దాడులతో పాడి పశువులను కోల్పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పులి సంచారం కారణంగా గ్రామ పరిసర ప్రాంతాల్లో తీవ్ర భయం నెలకొంది. ముఖ్యంగా పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు భయంతో అడుగులు వేయలేని పరిస్థితి ఏర్ప డింది. ఉదయం, సాయంత్రం సమయాల్లో పులి కనిపిస్తుందేమోనన్న భయంతో గ్రామస్తులు బయటకు రావడానికి కూడా జంకుతున్నారు. పులి దాడులపై అటవీ శాఖ అధికారులు ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోవడం లేదని రైతులు అస హనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. అలాగే పులి దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన పాడి పశువులకు ప్రభుత్వం తగిన పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. అటవీ శాఖ అధికారి మొయి నుద్దీన్ మాట్లాడుతు రైతులు, గ్రామస్తులు అప్రమ త్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచించారు. అలాగే పులి దాడిలో చనిపోయిన పాడి పశువుల వివరాలను నమోదు చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## లంచం తీసుకున్న కేసులో సూపరింటెండెంట్ అరెస్ట్

**(మొదటి పేజి తరువాయి)**

గుర్తించారు. భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో బెనమీ పేరుతో ఉన్న ఖాతా ద్వారా 15-09-2022 నుంచి 20-09-2023 మధ్య రూ.14,77,003 మేర అక్రమంగా లంచం స్వీకరించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎగల మధుసూదన్‌ను అదుపులోకి తీసుకుని కరీంనగర్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కేసు పై దర్యాప్తు కొనసాగుతోంది. లంచం డిమాండ్ చేస్తే ఫిర్యాదు చేయండి ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినట్లయితే ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు. అలాగే వాట్సాప్ 9440446106, ఫేస్‌బుక్ (Telangana ACB), ఎక్స్ (Twitter) @TelanganaACB ద్వారా కూడా సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.

## ట్రంప్ ఆగడాలపై మోడీ స్పందించాలి

### - మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**సూర్య కరీంనగర్**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై యుద్ధ చర్యలు చేపట్టడం వల్ల ప్రపంచవ్యాప్తంగా సమస్యలు తలెత్తుతున్నాయని, దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడి స్పందించాలని సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఇరాన్‌పై అమెరికా దాడులు, దేశంలో గ్యాస్ కొరతకు వ్యతిరేకంగా సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కరీంనగర్ గీతాభవన్ చౌరస్తాలో సీపీఐ నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ల కొరతను నిరసిస్తూ కట్టెల పొయ్యిని వెలిగించి ఆందోళన వ్యక్తం చేశారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ట్రంప్ హిట్లర్ తరహాలో వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. యుద్ధ పరిస్థితుల కారణంగా గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అమెరికా వెంటనే ఇరాన్‌పై యుద్ధాన్ని నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్, న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు, బీర్ల పద్మ, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, మచ్చ రమేష్, కొట్టే అంజలి, తెరాల సత్యనారాయణ, గామినేని సత్యం, భారతి, కూన రవి, నగునూరి రమేష్, బాకం ఆంజనేయులు, చెంచల మురళి, ఆవునూరి రమేష్, బాపురెడ్డి, విష్ణు, రజిత, స్వప్న, సుజాత, రవళి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హామీలు గాలికొదిలేసింది

## - బీజేపీ నేతలు కోరుట్ల తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

**సూర్య కోరుట్ల**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆరోపించింది. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్థానిక తహసీల్దార్ (ఎమ్మార్వో)ను కలిసి వివిధ ప్రజా సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీ నారాయణ మరియు ఇతర ముఖ్య నేతలు మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన



కాంగ్రెస్, నేడు ప్రజలను నమ్మించి వంచించిం దని విమర్శించారు. ముఖ్యంగా యువత ఎదురుచూస్తున్న జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఊసే లేదని మండిపడ్డారు. పేదలకు గృహ నిర్మాణ పథకం, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు అటకెక్కాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం రైతు భరోసాను సకాలంలో అందించకపోవడంతో సాగు పెట్టుబడుల కోసం రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిం చాల్సి వస్తోందని నేతలు పేర్కొన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టడం వల్ల సామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగలేక అవస్థలు పడుతు న్నారని వారు ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, ఉపాధ్యక్షులు మైదం సత్యనా రాయణ, గిన్నెల శ్రీకాంత్, పోతూగంటి శ్రీని వాస్, ఇట్యాల నవీన్, మచ్చ శేఖర్, తులసి కృష్ణ, బెక్కం అశోక్, బీజేవైఎం అధ్యక్షులు కళల సాయి చందు, మర్రిపెల్లి నవీన్, నల్ల రాజాం, బాల్క ప్రేమ్ సాగర్, ఆడెపు ప్రణయ్ తదితర బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ బిజెపి నిరసన

**సూర్య, ఇల్లందకుంట**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బైరెడ్డి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి మండల తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాల విషయాలను తెలియపరుస్తూ ప్రభుత్వం నిరుద్యోగులకు యువతి యువకులకు హామీలను విస్మరించడం జరిగిందని, అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేయాలని, వితంతు వృద్ధులకు పింఛన్లు, రైతులకు రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ సకాలంలో చెల్లించాలని, రుణమాఫీ సంపూర్ణంగా నిర్వహించాలని, ప్రభుత్వం ప్రకటించిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లకు 1,00,116/- లతో పాటు తులం బంగారం ఇవ్వాలని, అర్హులైన మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500/- చెల్లించాలని పత్రికా ముఖంగా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నామని అన్నారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని నిరుద్యోగ యువతి యువకుల సమస్యలను, వితంతు వృద్ధులకు పెన్షన్లను, నిరుపేద ఇల్లు లేని వారికి ఇండ్లను, మహిళా సమస్యలను రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి ఇల్లందకుంట మండల శాఖ పక్షాన కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, కొత్త శ్రీనివాస్,ఇంగ్లే ప్రభాకర్, బొమ్మాడి శ్రీధర్ రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి, రేణుకుంట్ల కుమార్, మురహరి గోపాల్, ఉప్పు దుర్గయ్య, సామ కర్ణాకర్ రెడ్డి, తుపాకుల సతీష్, పిట్టల రాజు, పలకల కిషన్ రెడ్డి, చిట్ల శ్రీనివాస్, చింతల ఐలయ్య, గుత్తికొండ పవన్, నాగపూరి వంశీ, మాదాసు మొగిలి, ఎలావేణి శ్రీధర్, రాంబాబు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మెట్పల్లిలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య కోరుట్ల రూరల్**



చిన్నామెట్పెల్లి గ్రామ సర్పంచ్ పాలకవర్గం ఆధ్వర్యం లో సన్ రైజ్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం కలదు. సోమవారం రోజున ఉదయం తొమ్మిది గంటల నుండి 12 గంటల వరకు వరకు ఉచితవైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కాయక్రమం లో మహమ్మద్ రహీం సర్పంచ్ ఉప సర్పంచ్ వేలుమల మంజుల గ్రామ పాలకవర్గం సభ్యులు, కార్యదర్శి , గ్రామపంచాయతీ సిబ్బంది, వైద్యులు వైద్య సిబ్బంది దాదాపు ఐదువందల కు పైగా ప్రజల కు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.

## గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**సూర్య, రాయికల్**



మండలం లోని ఇటిక్యాల గ్రామంలో పశు వులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు.ఇందులో 12 గోజాతి,118 గేదె జాతి మొత్తం 130 పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు ప్రాథమిక పశువైద్య కేంద్రం రాయికల్ ఆధ్వర్యంలో వేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్,ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయి రెడ్డి,పశు వైద్య సిబ్బంది మహమ్మద్ ఆజం ఖాన్, ఏల్ ఎస్ ఏ గంగా చారి,జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఖాలిక్,సంతోష్,శోభ స్థానిక రైతులు బోడగం మల్లారెడ్డి,జక్కిడి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఎంపిక

**సూర్య, హుజురాబాద్**

రాబోయే విద్యా సంవత్సరానికి క్రీడా పాఠశాలకు అర్హులైన విద్యార్థులను క్రీడలను నిర్వహించి విజేతలను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హుజురాబాద్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన మూడో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వివిధ అంశాల్లో క్రీడలు నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సమ్మిరెడ్డి, డిఎం శోభారాణి, ఎస్జిఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు రేణుక, పి. రాజు, టి. భాగ్యలక్ష్మి, సిఆర్పి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపయోగంలోకి పారిశ్రామిక వ్యర్థాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



పారిశ్రామిక వ్యర్థాలతో సింథటిక్ కాంక్రీట్ల తయారీకి పరిశోధనలు జరుగుతున్నాయని ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ పి. స్వామి నాగ రత్నగిరి అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ సహాయముతో బిల్డింగ్ మెటీరియల్స్ లను తయారు చేస్తున్నారన్నారు. మెటీరియల్స్ యొక్క పనితనాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీతో సిమ్లేషన్ చేసి పరీక్షిస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శంకర్ మాట్లాడుతూ.... సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ రకములైన కంప్యూటర్ సాఫ్ట్ వేర్స్ ను నేర్చుకుని సివిల్ ఇంజనీరింగ్ పరిశ్రమలలో పనిచేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అనిల్, అధ్యాపకులు ప్రజ్ఞ, దివ్య రాణి, నిశాంత్, అలియా, జగన్, నవీన్, కిరణ్, సమన్వయకర్త మనోజ్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వడదెబ్బ మృతులకు పరిహారం కు ఉత్తర్వులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వేసవిలో వడ దెబ్బ ప్రమాదం పొంచి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం వడ దెబ్బను ప్రత్యేక విపత్తు కింద గుర్తించి రూ. 4లక్షల పరిహారం ను అందించడానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిహారం ఎలా పొందాలో వివరాలను తెలంగాణ రెవిన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షులు,ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు. వ్యక్తి మృతి చెందితే వివరాలను సంబంధించిన తహసీల్దార్ కార్యాలయంలో తెలియజేయాలి. తహసీల్దార్, ప్రభుత్వ వైద్యాధికారి, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆయా వ్యక్తి మృతి పై విచారణ జరుపుతారు. తహసీల్దార్, వైద్యాధికారి, ఎస్ఐలు వేర్వేరు గా పరిశీలిలన రిపోర్టులను రూపొందిస్తారు. భాధితుల దరఖాస్తుతో పాటు అధికారుల రిపోర్టులను తహసీల్దార్ కలెక్టర్ కు పంపిస్తారు. కలెక్టర్ రిపోర్టులను పరిశీలించి వడదెబ్బతోనే మృతి చెందినట్లయితే మృతుని కుటుంబానికి రూ. 4లక్షల పరిహారం ను అందజేస్తారు.

## బ్రెయిన్ స్ట్రోక్ తో జూనియర్ అసిస్టెంట్ సాకేత్ మృతి

### - గతంలో తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఎరబాటి సాకేత్(34) ఆదివారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. కరీంనగర్ లోని తన ఇంటిలో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. హుటాహుటినా చికిత్స నిమిత్తం తరలించగా మృతి చెందారు. ఈయన తండ్రి రెవెన్యూ శాఖలో విఆర్ఓ గా పనిచేస్తూ చొప్పదండి లో రోడ్డు ప్రమాదంలో గత కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందారు. ఆయన ఉద్యోగం కుమారుడైన సాకేత్ కు రావడం జరిగింది. దీంతో గత సెప్టెంబర్ లో బదిలీ పై సాకేత్ జూనియర్ అసిస్టెంట్ గా రావడం జరిగింది. ఈయనకు గత 15 నెలల క్రితం వివాహం జరిగింది. అందరితో కలుపుగోలుగా ఉండే సాకేత్ మృతి పట్ల రెవెన్యూ కార్యాలయంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఆయన మృతి కి తహసీల్దార్ పార్నంది సుమన్, డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, ఆర్ఐ కె.మహేష్, గడ్డం రవిశంకర్, జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్, జిపివో లు, సిబ్బంది సంతాపం వెళ్లబుచ్చారు.

## మున్నూరు కాపు యూత్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో మున్నూరు కాపు యూత్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా రేండ్ల రమేష్, ఉపాధ్యక్షుడిగా బండ సంపత్, జనరల్ సెక్రటరీగా బూస అజయ్, కోశాధికారిగా జంగిలి తిరుపతి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి శాలువాతో సన్మానించి స్వీట్స్ తినిపించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సంఘాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని, యువత ఐక్యంగా పని చేస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ఈ సందర్భంగా అభినందించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని బస్టాండ్ లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎనగందుల వీరేశం,కార్యదర్శి అయిత నరేందర్,నాయకులు గంప ఆనందం,ఎనగందుల సత్యనారాయణ,చింత అశోక్,లింగ శ్రీనివాస్, చౌడారపు లక్ష్మినారాయణ,కూరగాయల అశోక్, పిప్పారి జగన్ మోహన్,ఆంజనేయులు,సురేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు సోమవారం హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం, మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లు అందించడం, టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందిస్తున్న గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు అభినందనీయులు అన్నారు. ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ... 2011 నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు అన్ని రకాల సహాయం చేస్తూ చేయూతనిస్తున్నట్లు తెలిపారు. ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను సైతం చేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపా ధ్యాయులు సిహెచ్ మల్లేశం, ఉపాధ్యాయులు పి. శ్రీనివాస్, ఏ. జయపాల్ రెడ్డి, ఏ. శ్రీనివాస్, వి. వెంకటేశ్వర్లు, ఏ. లక్ష్మణ్, కె. రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ జగిత్యాల పట్టణంలోని వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించినారు. ఈ సందర్భంగా వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకులు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియం బర్స్మెంట్ నిధులను సకాలంలో చెల్లించకపోవడం ద్వారా ప్రైవేటు కళాశాల యజమానులు ఆర్థికంగా నష్టపోయి , తమ సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదని, తద్వారా ఈ కళాశాలల పై ఆధారపడిన వందలాదిమంది సిబ్బంది కుటుంబాలపై ఈ



ప్రభావం పడి, వారు తమ పిల్లలకు కూడా సరైన విద్యను అందించలేని పరిస్థితి కుటుంబాన్ని పోషించుకోలేని స్థితికి దిగజారినారని ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా గత 15 ఏళ్లుగా వివిధ కళాశాలలో పనిచేస్తున్నామని, త్రయం బర్స్మెంట్ నిధులు సకాలంలో విడుదల చేయనప్పటికీ తమ యజమాన్యాలు అప్పులు చేసి మరి ఇప్పటివరకు మా కుటుంబాలను పోషించాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి నిధులు రాకున్నా కూడా ఎంతోమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తమ యజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయారని, ప్రభుత్వం ఇప్పటికైనా ప్రైవేట్ కళాశాలల సిబ్బంది స్థితిగతులను అర్థం చేసుకొని, తమ యజమాన్యాలకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలను విడుదల చేయడం ద్వారా మా కుటుంబాలను ,అదేవిధంగా ఉన్నత విద్య అందుకునే విద్యార్థులను ఆదుకోవాలని కోరి నారు. కొన్ని సందర్భాలలో ఫీజు తమ సర్టిఫికెట్లు తిరిగి పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇటు అధ్యాపకుల విద్యార్థుల సమస్యలు తీరాలంటే వెంటనే ప్రభుత్వం స్పందించి ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలి అని కోరినారు. కార్యక్రమంలో రామకృష్ణ, నలంద, ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలకు చెందిన 50 మంది అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేట్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



తెలంగాణ స్టేట్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కవితా రెడ్డిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాదులోని ఆమె ఛాంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## పత్తి సాగు దుష్ప్రభావాలపై రైతులకు అవగాహన

**- రైతులకు సూచనలు సలహాలు అందించిన శాస్త్రవేత్త రజినీకాంత్..**

**సూర్య రామడుగు**



రామడుగు మండ లంలోని వెదిర రైతు వేదికలో సోమవారం హెర్బిసైడ్ టాలరెంట్ (HT) పత్తి సాగు వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారిని ఏ.త్రివేదిక అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ARSK చింతకుంట శాస్త్రవేత్త డా. రజినీ కాంత్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ హెర్బిసైడ్ టాలరెంట్ (HT) పత్తి సాగు రైతులకు అనేక విధాలుగా నష్టాలను కలిగించే అవకాశముందని తెలిపారు. ఇటువంటి విత్తనాలు అనధికారికమైనవని రైతులు వాటిని సాగు చేయకూడదని సూచించారు. అలాగే ప్రభుత్వ అనుమతి పొందిన పత్తి విత్తనాలనే ఉపయోగించాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి త్రివేదిక సర్పంచ్ అంజనీ కుమార్ ఉపసర్పంచ్ దుద్యాల రాజిరెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు సంపత్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రైతులు పాల్గొన్నారు.

## అక్షరాలా 'జవాన్' అంటే ఇతనే

**-అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్మీ జవాన్ ఆర్థిక సాయం**

**సూర్య,వీణవంక**



దేశాన్ని కాపాడడమే కాదు... కష్టాల్లో ఉన్న తోటి మనిషిని ఆదుకోవడం కూడా తన బాధ్యత అని చాటుకున్నారు ఇండియన్ ఆర్మీ జవాన్ గుండబోయిన రమేష్ యాదవ్. బ్రెయిన్ స్ట్రోక్తో ఆర్థికంగా చితికిపోయిన ఒక కుటుంబానికి అండగా నిలిచి తన ఉదారతను చాటుకున్నారు. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నెరెళ్ల శ్రీరామ్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్కు గురయ్యారు. చికిత్స కోసం ఇప్పటికే ఆయన కుటుంబం సుమారు 12 లక్షల రూపాయలు ఖర్చు చేసింది. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో తదుపరి వైద్య ఖర్చుల కోసం ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. ?ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట మండలం కొరపెల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ రమేష్ యాదవ్, స్వయంగా శ్రీరామ్ ఇంటికి వెళ్లారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, తన వంతు సాయంగా 5,000 రూపాయల నగదును అందజేశారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మనందరి బాధ్యత అని, శ్రీరామ్ కోలుకోవడానికి దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సాయం అందించాలని గుండబోయిన రమేష్ యాదవ్ ఆర్మీ జవాన్ అన్నారు. శ్రీరామ్ కుటుంబ సభ్యులు జవాన్ చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. తోటి సైనికులు, గ్రామస్తులు రమేష్ యాదవ్ను అభినందిస్తున్నారు.

## నేడు తాటిపల్లి గురుకుల పాఠశాలలో క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

**సూర్య మల్యాల:**

మల్యాల మండల స్థాయి క్రీడాపాఠశాల 4వ తరగతి ప్రవేశం కోసం ఎంపిక పోటీలు తాటిపల్లి గురుకుల పాఠశాలలో మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించబడినని మండల విద్యాధికారి జయసింహ రావు తెలిపారు.ఇందులో అర్హత సాధించిన విద్యార్థులు జిల్లాస్థాయి ఎంపిక పోటీలకు పంపుతామని అన్నారు పోటీలలో పాల్గొను విద్యార్థులు ఆన్లైన్ పత్రం, ఆధార్ కార్డు, జన్మదిన ధృవీకరణ పత్రం, 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు కుల ధృవీకరణ పత్రం ప్రతులు 5ఫొటోలు తీసుక రావాలని మరియు ఎంపిక పరీక్షలు 30 మీటర్ల స్ప్రింట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, షటిల్ రన్, వర్టికల్ జంప్, ప్లేసిబిలిటి టెస్ట్, మెడిసన్ బాల్ త్రో,800 మీటర్ల పరుగు లో పరీక్షలు ఉంటాయని మండల విద్యాధికారి జయసింహ రావు తెలిపారు

## జవ్వాజి హరీష్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా ప్రతినిధులు

**సూర్య రామడుగు**



రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ నాన్నమ్మ జవ్వాజి మల్లమ్మ ఈ నెల 13న అనారోగ్యంతో మృతి చెందింది. కాగా సోమవారం హరీష్ కుటుంబాన్ని లక్ష్మీపూర్ రామచంద్రాపూర్ గ్రామాల సర్పంచులు ద్యావ అనంతరెడ్డి కదారి రాజేశం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలుకపల్లి దేవయ్య లు కలిసి మృతి చెందిన మల్లమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలిపి ఘనంగా నివాళులు అర్పించారు.

## అమలుకు నోచుకోని ఆరు గ్యారంటీలు

**సూర్య మేడిపల్లి /భీమారం**



రాష్ట్రభారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు గడచిన రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు అమలుకు నోచుకోకపోవడం, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తూ స్థానిక భీమారం మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కు సోమవారం రోజు భీమారం మండల బిజెపి పార్టీ ప్రెసిడెంట్ నాగం శివకుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాగం శివకుమార్ మాట్లాడుతూ మండలంలోని రైతుల పంట మార్పిడి విధానంలో భాగంగా సాగుచేసిన యాసంగి మొక్కజొన్న పంటకు సరైన మార్కెట్ లేక రైతులు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి యాసంగి మొక్కజొన్న పంట ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుండి పంటలను కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ ప్రెసిడెంట్ ముంజ శ్రీనివాస్, సర్పంచ్ నివేదిత మనోజ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రాము, లింగం గౌడ్, మండల వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, కార్యకర్తలు సాయి రెడ్డి, సంతోష్, రెబ్బాస్ మల్లయ్య, రాపర్తి రమేష్, బాలసాని మహేష్, పెద్ది మధు, జవ్వాజి నరేష్, నాగేష్, శ్రీధర్, శేఖర్, పులి రమేష్, గంగారెడ్డి, మహేందర్ రెడ్డి, పల్లి వంశీ, బద్దం జలపతి రెడ్డి, బొడ్డు బక్కన్న, అనిల్ రావు, వేంపల్లి మధు, సత్యపాల్, శ్రీనివాస్, సాగర్ లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మానం

**సూర్య ఇల్లందకుంట**

ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను పాలకమండలి సభ్యులను సర్పంచ్ బక్కతట్ల లక్ష్మీ రవీందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ రవీందర్ తో పాటు ఉప సర్పంచ్ పిట్టల రాజు, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కోరుట్ల పట్టణానికే తలమానికం 'గడి గురుజులు' ఇక్కడ భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేయాలి

**- చైర్ పర్సన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కార్యాలయం కు 28వ వార్డు కౌన్సిలర్ కొక్కెర వెంకటేష్ విన్నపం**

**సూర్య కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని 28వ వార్డులో గల చారిత్రక కట్టడం "గడి గురుజుల" వద్ద భారీ జాతీయ జెండాను (High Mast National Flag) ఏర్పాటు చేయాలని ఆ వార్డు కౌన్సిలర్ కొక్కెర వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మున్సిపల్ కమిషనర్ కార్యాలయంకు, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ మహ్మద్ షాహిద్ ని కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.?ఇటీవల మున్సిపల్ సాధారణ సమావేశంలో పట్టణ గౌరవార్థం ఒక చోట అత్యంత ఎత్తైన జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని ఎజెండాలోని 20వ అంశంగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఆ జెండాను ఏర్పాటు చేయడానికి గడి గురుజుల ప్రాంతమే అత్యంత అనువైనదని వెంకటేష్ పేర్కొన్నారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"కోరుట్ల పట్టణ చరిత్రలో గడి గురుజులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇప్పటికే ఈ కట్టడం జాతీయ జెండా రంగులతో అలరారుతూ ప్రజలను ఆకట్టుకుంటోంది. ఇక్కడ హై మాస్ట్ ఫ్లాగ్ ఏర్పాటు చేయడం వల్ల ఆ చారిత్రక కట్టడానికి మరింత శోభ రావడమే కాకుండా, పట్టణానికి వచ్చే పర్యాటకులకు మరియు ప్రజలకు ఇది ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. మున్సిపల్ పాలక వర్గం మరియు అధికారులు సానుకూలంగా స్పందించి, వెంటనే పనులు ప్రారంభించాలని కోరుతున్నాం.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం

## - ఇఫ్తార్ విందులో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని, రంజాన్ పండుగ వస్తే వరుసలతో పిలుచుకునే సంస్కృతి ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని మజీద్ ఏ కౌసర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎండీ. జాఫర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఇక్కడ జీవిస్తామని గొప్పగా ఆలోచన చేసిన కేసీఆర్ హిందు, ముస్లిం, క్రిస్టియన్ పండుగలను అధికారికంగా నిర్వహించి గొప్ప సందేశం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రతి పండుగకు కానుకలు అందజేసి పండుగలను ఘనంగా నిర్వహించారన్నారు. అయితే ఒక్క క్షణం మన ఆలోచన



మారిపోవడం వల్ల అనేక అనర్థాలు చూస్తున్నామని, రంజాన్ పండుగ వచ్చిందనే తోఫాలు అందించే సంస్కృతి గురించే మాట్లాడుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం గొప్పగా ఉండాలంటే పండుగలను గొప్పగా జరుపుకోవాలంటే ప్రభుత్వ సహకారం అవసరమని ఈ ప్రభుత్వం గుర్తించాలన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు చేసే కఠోర ఉపవాస దీక్షలతోనైనా ప్రభుత్వంలో మార్పు రావాలని, వచ్చే రంజాన్ మాసంలోనైనా ప్రభుత్వ కానుక అందించాలన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మతకలహాలు వస్తాయని, హైదరబాద్ అల్లకల్లోలం అవుతుందని, నక్సలిజం పెరుగుతుందని తెలంగాణాను అడ్డుకున్నారని, కానీ అడ్డుకునోళ్లే నివ్వేరపోయేలా పదేళ్లపాటు కేసీఆర్ గొప్పగా పాలన అందించారని ఆయన అన్నారు. కేసీఆర్ ఆలోచన, ఆయన పాలన ఏ విధంగా ఉండేదో ప్రతి ఒక్కరికి ఈనాడు అర్థం అయిందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందని, ముస్లిం సోదరీసోదరులకు రంజాన్ శుభాకాంక్షలను ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేశి రవీందర్, పూదరి సత్యనారాయణ, నాగెల్లి సాంబయ్య, కాపురబోయిన భాస్కర్, మ్యాదరబోయిన కుమార్, అల్లం తిరుపతి, బూరుగు రాజు గౌడ్, రోడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, బొంకూరి పోశం, పాశం ఓదెలు, ఎండి. ముజీబ్, ఎండి. షాబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

## - బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి

**సూర్య, వేములవాడ**

వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అర్బన్ ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు. ఎన్నికల సమయంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మిడ్ మానేరు డామ్ ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇవ్వాల్సిన రూ. 5,04,000 ఆర్థిక సహాయం, పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. అప్పట్లో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ముంపు గ్రామాల్లో రాత్రి బస చేసి ప్రజలకు ఇచ్చిన



హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడం లేదని బీజేపీ నాయకులు విమర్శించారు. ప్రభుత్వం వెంటనే హామీలను అమలు చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతపల్లి వెంకటేశ్వరరావు, యువమోర్చా రాష్ట్ర నాయకుడు జింక అనిల్, మండల ప్రధాన కార్యదర్శి గుండెకార్ల లక్ష్మణ్, ఆరేపల్లి ఉపసర్పంచ్ సిలువేని ప్రశాంత్, ఉపాధ్యక్షులు ఎరుగోక్కుల రమేష్, సీనియర్ నాయకులు చల్ల నరసయ్య, రేగుల పరుశురాం, పోచంపల్లి భాను, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గోనె భాస్కర్, మండల కార్యదర్శి కొలనూరి సంజీవరెడ్డి, చొక్కాల మధు, అధికార ప్రతినిధి విశ్వనాథం శ్రీధర్, నాయకులు పెరంగాని మల్లేశం, ముదాం శ్రీనివాస్, చొక్కాల ప్రశాంత్, చర్ల దేవరాజ్, కంసాని రాము, వికాస్, గొడుగు మహేష్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ ప్రత్యేక చొరవతో అభివృద్ధిలో మరో ముందడుగు

## - వీధులకు రోడ్డు నెంబర్లు - నూతన బోర్డుల ఏర్పాటు

**సూర్య బోయినిపల్లి..**

మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ నేతృత్వంలో, పాలకవర్గ సభ్యుల సమక్షంలో గ్రామంలోని వీధులకు రోడ్డు నెంబర్లను ఏర్పాటు చేసి నూతన బోర్డులను ఏర్పాటు చేశారు. గ్రామంలోని వీధులన్నీ దాదాపు ఒకే విధంగా ఉండటంతో గ్రామానికి కొత్తగా వచ్చే వ్యక్తులు అడ్రస్ గుర్తించడంలో అయోమయానికి గురవుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపట్టారు. సర్పంచ్ ప్రత్యేక చొరవతో గ్రామంలోని ప్రతి వీధికి రోడ్డు నెంబర్లు కేటాయించి బోర్డులను ఏర్పాటు చేయ



డంతో గ్రామస్తులు గత కొన్నాళ్లుగా ఎదురు చూస్తున్న సమస్యకు పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ, గ్రామానికి వచ్చే ప్రజలు, అధికారులు, అత్యవసర సేవల సిబ్బంది వీధులను సులభంగా గుర్తించేందుకు ఈ బోర్డులు ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన మౌళిక సదుపాయాలను అందించడంలో పాలకవర్గం ఎప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో కూడా గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుసుంబ మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, వార్డు సభ్యులు కొంకటి కమలాకర్, కుడుకల శ్రీకాంత్, ఉమ్మారెడ్డి అనిల్ రెడ్డి, ఆవుల మల్లయ్య, ఎర్ర నాగరాజు, కొనుకటి చంద్రయ్య, ఎర్ర శ్రీకాంత్, కొనుకటి మహేందర్, కడుదుల నాగరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్ఐ ఉదయ్ కుమార్

**సూర్య వెల్గటూర్**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెల్గటూర్ ఎస్ఐ పులిచెర్ల ఉదయ్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని మహాత్మా జ్యోతిభాపూలె బిసి గురుకుల పాఠశాలలో కళాబృందం ద్వారా విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు చట్టాలు, షి టీం, సైబర్ నేరాలపట్ల అప్రమత్తత, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదలపై అవగాహన, విద్యార్థుల క్రమశిక్షణ, డయల్ 100పై పోలీసు కళాబృందం చేత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉదయ్ కుమార్ మాట్లాడారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏలాంటి మోసాలకు గురికాకుండా, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గొప్ప చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

## - నర్మాలలో సీమంతం నిర్వహిస్తున్న సర్పంచ్ అర్చన, సిడిపిఓ ఉమారాణి

**సూర్య గంభీరావుపేట**

గర్భిణీలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని నర్మాల గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన-ఆంజనేయులు తెలిపారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని రైతు వేదికలో సర్పంచ్ అర్చన సొంతంగా సమకూర్చిన గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రాల పరిధిలోని గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీల ఆరోగ్యం ఆయుష్షు పెరగాలని పండంటి బిడ్డ పుట్టాలని ఆకాంక్షిస్తూ, నిండు ముత్తయిదువులతో పూలు పండ్లు చీర సారేతో సాంప్రదాయ బద్ధంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ ఉమారాణి మాట్లాడుతూ.. గర్భిణీలు పోషకాహారం ఆకుకూరలు పండ్లు పాలు గుడ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. మానసికంగా ప్రశాంతంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్రె సుదర్శన్, సూపర్వైజర్ రేణుక వార్డు సభ్యులు శిరీష జ్యోతి ఎల్లం, పంచాయతీ కార్యదర్శి రూతు, హౌసింగ్ ఏఈ భవ్య, ఏఎన్ఎం హేమలత, భారతి, అంగన్వాడి టీచర్లు అంజలి పద్మ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాత్రికేయుడి సోదరి వివాహ వేడుక

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని నాంపల్లి ఫంక్షన్ హాల్‌లో పాత్రికేయుడు జింక శ్రీధర్ సోదరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, వేములవాడ టీయూడబ్ల్యూజే హెచ్-143 అధ్యక్షులు మహమ్మద్ రఫిక్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో పలువురు స్థానిక విలేకరులు కూడా హాజరై వధూవరులకు తమ శుభాకాంక్షలు తెలిపారు.

# పని దినాలను సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని శానబండ గ్రామంలో జి రామ్ జి (ఉపాధి హామీ) పనులు కొండెంగాల బోర్ వద్ద సర్పంచ్ గాదం భాస్కర్, సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ పని దినాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వారు అన్నారు, అలాగే త్రాగునీరు , నీడ ఇతర సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మారుతి, ఉప సర్పంచ్ కడారి రజిత, వార్డు మెంబర్ గాదం శంకరయ్య మేటు దైవాజ తదితరులు పాల్గొన్నారు.

# నందిని సీదారెడ్డికి కళాశ్రీ అభినందనలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజాకవి మాజీ తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సీదారెడ్డికి సాహిత్య అకాడమీ ఢిల్లీ ప్రభుత్వం వారు సోమవారం కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని ప్రకటించింది. సిధారెడ్డి రచించిన ఉపద్రవ కావ్యం అనిమేష గ్రందానికి గాను ప్రకటించినట్లు అకాడమీ తెలిపింది. ఈ నెల 31న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల కు చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు, ప్రధాన అడ్మిన్ కవయిత్రి అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, కటుకం కవిత, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, డా. శ్యామ్ సుందర్, రుద్రాంగి కమల, రుద్ర మాణిక్యం తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# జాతీయ రహదారి 563 నిర్మాణం పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. భారత జాతీయ రహదారి సంస్థ, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకులు భరద్వాజ్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా సమావేశం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణానికి సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా పిడి భరద్వాజ్ పలు విషయాలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వరంగల్ నుండి కరీంనగర్ వరకు 89 శాతం పనులు పూర్తయ్యాయని, ఈ ఏడాది జూలై 31



లోగా నిర్మాణం పూర్తి చేసేందుకు లక్ష్యం నిర్దేశించామని తెలిపారు. భారత జాతీయ రహదారి సంస్థ, రెవిన్యూ అధికారులు సమన్వయంతో భూసేకరణ తదితర సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. దాదాపు 90 శాతం పనులు పూర్తయినందున మిగిలిన పనుల్లో వేగం పెంచాలని అన్నారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

**- కొత్తపల్లి-హుస్నాబాద్ రహదారి నిర్మాణంపై సమీక్ష**

కొత్తపల్లి–చిగురుమామిడి, చిగురుమామిడి–హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనుల పురోగతిపై రోడ్లు, భవనాల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సమీక్షించారు. రెవెన్యూ, పంచాయతీ, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్ అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని భూ సేకరణ, ఎలక్ట్రిక్ స్తంభాల తొలగింపు, పునర్నిర్మాణం తదితర అంశాలపై చర్చించాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణ పనుల గురించి ప్రతివారం సమీక్షిస్తానని వెల్లడించారు. సమావేశంలో రోడ్లు భవనాల శాఖ ఈఈ నరసింహచారి, డి.ఈ రాజశేఖర్ ఉన్నారు.

# శివాజీ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దారుకి వినతి

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రైతుల ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న రైతు భరోసా నిధులు,ఈ యాసంగి పంట రైతు భరోసా నిధులను ఏలాంటి జాప్యం లేకుండా వెంటనే చెల్లించాలని,మండల కేంద్రంలో రెండు మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవదాసుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా నిధుల విడుదల జాప్యము కారణంగా రైతులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి,ఈ సీజన్ రైతు భరోసా నిధులను విడుదల చేయాలని,అదేవిధంగా



రాయికల్ మండల కేంద్రంలో రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని రైతులు ఈ సీజన్లో ఎక్కువగా మొక్కజొన్న పంటను సాగు చేసినారని,ఎక్కువ పంట దిగుబడి వచ్చేటువంటి అవకాశం ఉన్నందున రాయికల్ మండలానికి ప్రక్కన ఉన్నటువంటి మండలాలైన మేడిపల్లి, మల్లాపూర్,సారంగాపూర్ మండలాలకు చెందినటువంటి రైతులు కూడా వారు పండించినటువంటి మొక్కజొన్న ధాన్యం విక్రయించేందుకు రాయికల్ కు వస్తున్నారని, ఒక కొనుగోలు కేంద్రము సరిపోక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.కావున ఈ సీజన్లో రెండు మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసి తగు సరైన వసతులను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు జిల్లాల గంగారెడ్డి, దమ్మా గంగారెడ్డి, జిల్లాల రాజారెడ్డి, పాతూరు జలపతి రెడ్డి,బోడుగం ముత్యం రాజు రెడ్డి,కుర్మ మహిపాల్ రెడ్డి, పాతూరి సురేష్ రెడ్డి, కడపటి మోహన్ రెడ్డి,పటేల్ గోపాల్ రెడ్డి, కుంభాల సంతోష్ రెడ్డి,జిల్లాల పెద్ద గంగారెడ్డిలు పాల్గొన్నారు.

# శిశుగృహ నుండి పిల్లల దత్తత

**- ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ శిశుగృహ నుండి పిల్లలను దత్తత తీసుకున్న దంపతులకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఉత్తర్వులు అందజేశారు. కరీంనగర్



శిశు గృహలో పెరుగుతున్న శిశువును సిద్దిపేటకు చెందిన దంపతులు, మరో ఇద్దరు చిన్నారులను తమిళనాడుకు చెందిన ఇద్దరు దంపతులు దత్తత తీసుకున్నారు. వీరికి కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా దత్తత ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునేవారు, బాలసదనాలు, శిశు గృహ నుండి దత్తత కోరుకునేవారు జిల్లా పరిషత్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్గాన పర్వీన్, శిశు గృహ మేనేజర్ అపూర్వ పాల్గొన్నారు.

# కల్లెడ అనాథ చిన్నారులకు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి చేయూత

**సూర్య జగిత్యాల**

కల్లెడ గ్రామంలో తల్లిదండ్రులిద్దరిని కోల్పోయి అనాథలుగా మిగిలిన ముగ్గురు పిల్లలకు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులందరి సహకా



రంతో రూపాయలు 58,000 రూపాయల ను, ఒక 3,000 తో నిత్యావసర సరకులు, తినుబండారాలు అందించడం జరిగింది నిత్యజనగనమణ గ్రూప్ తరపున రూపాయలు 17,500 ,మొత్తం 75,500 రూపాయలను వారి బ్యాంకు అకౌంట్ లో జమచేసి ఫిక్స్ డిపాజిట్ చేయడం జరుగుతుందనీ సత్యసాయి నిర్వాహకులు బట్టు రాజేందర్ తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్, చిటు మల్ల లక్ష్మీనారాయణ, గూడూరు మురళీధర్ రావు, ఉత్తూరి గంగాధర్, కల్లెడ గంగాధర్ చైల్డ్ వెల్ఫేర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ హరీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పథకాలు సాధించిన గుట్రాజ్‌పల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని గుట్రాజ్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఆదివారం రోజు కొత్తపల్లి లోని ఆల్ఫోర్స్ స్కూల్ లో నిర్వహించిన అంతరాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్‌లో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు తమ నైపుణ్యంతో విజేతలుగా నిలిచారు.వాసాల హిమ వర్షిణి వెండి పథకం, సంబ కావ్య శ్రీ కాంస్య పథకం, బూస హర్షవర్ధన్ కాంస్య పథకం, మొతుకు అశ్వంత్ కాంస్య పథకం సాధించగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం గంగ నర్సయ్య మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ మద్రిపెల్లి శ్రీనివాస్‌ను విజేతలను ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో మెరవడం పట్ల తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# చెరువును కాపాడి మత్స్యకారులకు ఉపాధి కల్పించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మల్యాల మత్తడి చెరువును కాపాడి మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని బిసి, ఎస్సి, ఎస్టీ జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు




సోమవారం ప్రజావాణి లో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ చెరువులో నీళ్లు నింపడం కోసం 10 సంవత్సరాల క్రితం ముత్యంపేట వరద కెనాల్ వద్ద గత ప్రభుత్వం లో తూము నిర్మాణము చేశారని, కానీ చెరువులోకి పైపు లైన్ ఇవ్వకపోవడం వలన మత్స్య కారులకు చేపల పెంపకం కేవలం వర్షం నీటితోనే సాగుతోంది అన్నారు. వేసవి కాలం రావడంతో చెరువు పూర్తిగా ఎడారిల మారిపోవడంతో చెరువు భూమి ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్న భూమి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 200 మత్స్య కారుల కుటుంబాలకి ఈ చెరువే జీవనోపాధి అని, చెరువును కాపాడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిసి,ఎస్సి,ఎస్టీ, జేఏసి జిల్లా అధ్యక్షుడు మనాల కిషన్, జిల్లా ఇంచార్జి దువ్వాక శివ మహారాజ్, జేఏసీ బాధ్యులు ఉపేంద్ర, మత్స్య సంఘం అధ్యక్షుడు కొండూరీ భూమయ్యా, మత్స్య సంఘం సభ్యులు బట్టు నవీన్, ప్రసాద్,నవీన్, లక్ష్మీరాజం నర్సయ్య, పాల్గొన్నారు,

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**- ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఉద్యోగులకు సీపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ




జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్, ప్రధాన కార్యదర్శి ఖాదర్ బిన్ హాసన్,సమావేశంలో జగిత్యాల జిల్లా ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఆర్సీ, కరువు భత్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగ ఖాళీలతో ప్రస్తుతం పనిచేస్తున్న వారిపై పని భారం పడుతున్నందున ఖాళీగా ఉన్న నాల్గవ తరగతి ఉద్యోగాలను భర్తీ చేయాలనీ అరుణ కోరారు. ఉద్యోగుల కోసం కేంద్ర సంఘం తీసుకుంటున్న నిర్ణయాలను అరుణ ప్రశంశించారు.సమావేశంలో జిల్లా కార్యదర్శి నారాయణ, కోశాధికారి సతీష్ కుమార్, టౌన్ కార్యదర్శి భాగ్య, రాజేశం, సభ్యులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్ష స్వాములకు స్టీల్ పాత్రలు పంపిణి

**సూర్య,రాయికల్**

పర్యావరణ పరిరక్షణనే ధ్యేయంగా మూటపెల్లి గ్రామంలోని అంజన్న స్వామి దీక్ష స్వాములకు మధ్యాహ్నం భిక్షా కార్యక్ర



మంలో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి స్వాములకు స్టీల్ పాత్రలను అందజేశారు.ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అలాగే గ్రామంలో జరగబోయే ఏ శుభ కార్యక్రమాలకైనా స్టీల్ ప్లేట్లు,స్టీల్ గ్లాసులనే వాడాలని,మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు సభ్యులు తోగరి లక్ష్మీనర్సయ్య,కంటే రఘు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అలుపట్ల లక్ష్మణ్,ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు పిట్టల సునీల్,హనుమాన్ సేవా సమితి సభ్యులు తోగరి నర్సయ్య, మల్లేశం,హరీష్,రాజు, రాహుల్,శ్రీను,అర్జున్,ప్రణయ్,రిషి దీక్ష స్వాములు పాల్గొన్నారు.

# జి రామ్ జి ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని ఉండేడా గ్రామంలో జిరాంజీ( ఉపాధి హామీ) పనులు గ్రామ చెరువులో సోమవారం. సర్పంచ్ ఆవుల మమతా తిరుపతి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ



ప్రాంతాల్లోని కుటుంబాలకు వయోజన సభ్యులకు జీవనోపాధి కల్పిస్తూ భద్రతాస్థిరత్వాన్ని ఈ పథకం ఏర్పాటు చేస్తుంది అని అన్నారు, కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను ఉపాధి హామీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జోష్ నింపిన అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ (మల్యాల) "ఫెస్టాక్ట్" వార్షికోత్సవ వేడుకలు..

**సూర్య మల్యాల**

విద్యార్థులకు ఏకాగ్రతతో పాటు విశాల పట్ల విస్తృత అవగాహన అవసరమని సమాజంలో చక్కటి పేరు ప్రఖ్యాతలతో ఉండాలని మల్యాల సిఐ నీలం రవి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలో స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో "ఫెస్ట్ యాక్ట్" పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారుమాట్లాడారు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించడం చాలా స్ఫూర్తిదాయకమని వారి యొక్క బోధన




పద్ధతులు యావత్ తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థుల శ్రేయస్సుతై సమాజాభివృద్ధికై కృషి చేస్తున్న నరేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గది 36 సంవత్సరాలుగా దిగ్విజయంగా విద్యను అందిస్తున్నామని విద్యార్థుల శ్రేయస్సుకై అనేక ప్రణాళికను రూపొందిస్తూ అమలుపరుస్తూ తెలంగాణ రాష్ట్రానికే వన్నెతెస్తున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. అల్ఫోర్స్ రాష్ట్రంలో ఒక బ్రాండ్ ట్రెండ్ గా మారిందని హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు, ఆలపించిన పాటలు చాలా ఆకర్షింప చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి.

### - మండలంలో బెల్ట్ షాపులు నిషేధించాలి. - తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ వార్త.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిలో ఒక హామీ కూడా ఇప్పటివరకు పూర్తి చేయలేద నీ శ్రీరాంపూర్ మండల బిజెపి అధ్యక్షులు చిలువేరి సంపత్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల వాగ్దానాలు చేసి ప్రభుత్వంలోకి వచ్చిందని వాటిని ఇప్పటివరకు నెరవేర్చలేదని వాటి నన్నింటిని లేవనెత్తుతూ తాసిల్దార్ కు ఈరోజు వినతి పత్రం అందజేశారు. జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య విధానంతో విద్యార్థుల పింఛన్లు, కల్యాణ లక్ష్మి ,పేదలకు గృహ నిర్మాణ పథకం ,రైతులకు రైతు భరోసా ,భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ఆ



దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నడుస్తున్నాయని దీంతో యువత మద్యం తాగి చెడిపోవడంతో పాటు ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారని . బెల్టు షాపులు నిషేధించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బిజెపి నాయకులతో కలిసి తాసిల్దారు పుల్లూరి జగదీశ్వరరావుకు ఇచ్చిన వినతిపత్రంలో దీనిని కూడా చేర్చామన్నారు.అలాగే మొట్లప ల్లి మినహ మిగతా 23 గ్రామాల్లో కిరాణా షాపులలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారని,ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బెల్టు షాపులు నడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉండడం వలన రాత్రి 12 వరకు మద్యము తాగుతూ రోడ్లపైన పొలాల్లో తాగిన బాటిల్స్ పగలగొడుతున్నారు అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను నిషేధించేందుకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. మండలంలో బెల్టు షాపులు బంద్ చేయకుంటే బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ తరహాలో బెల్టీ షాపులు బందు చేసేందుకు మేధావులు, మహిళా సంఘాలు, నిరుద్యోగులు, విద్యావంతులతో మరో ఉద్యమం చేపడుతా మన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు పిల్లల మల్లి రాములు, బిజెపి నాయకులు దూస సాయి, ఎనగందుల సంతోష్, మల్లి పర్వతాలు, శినవేన కుమార్, నామని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 30వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశవ్యాప్తంగా బొగ్గు గనుల పెన్షనర్లకు కరువు భత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ పెంపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపునిచ్చింది. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అఖిల భారత బొగ్గు పెన్షనర్ల సంఘం పిలుపు మేరకు జరిగే ఈ ధర్నాలో సింగరేణి ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి తెలియ జేయాలని నాయకులు కోరారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ 1998లో కుదిరిన ఒప్పందం ప్రకారం మార్కెట్ ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి కోల్ మైన్స్ పెన్షన్



పెంచాలని నిర్ణయం ఉన్నప్పటికీ గత 28 సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా పెంపు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల బొగ్గు పెన్షన్ దారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం కొందరు సింగరేణి విశ్రాంత ఉద్యోగులు రూ.350 నుండి రూ.1000 లోపు మాత్రమే పెన్షన్ పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్‌ల కంటే కూడా తక్కువగా బొగ్గు పెన్షన్ దారులు జీవనం సాగించడం దురదృష్టకరమని అన్నారు. సరైన వైద్య సౌకర్యాలు లేక అనేక మంది ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డు ద్వారా రూ.25 లక్షల వరకు వైద్య సౌకర్యాలు కల్పించాలని, అలాగే 2016 నుంచే అమల్లోకి వచ్చిన గ్రాట్యుటీ సీలింగ్ రూ.20 లక్షలను చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం మరియు కోల్ ఇండియా యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యతతో పోరాటం కొనసాగించి పెన్షన్ పెంపుదల సాధించుకోవాలని, మార్చి 30న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే బొగ్గు పెన్షనర్ల ధర్నాను విజయ వంతం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, ఉపాధ్యక్షులు ఏ. గంగయ్య, కార్యదర్శి ఎన్. అంజయ్యతో పాటు నాయకులు ఆర్. రమేష్ లాల్, మురహరి, రమేష్, సూర్యం, కె. శంకర్, ఎం. రాజమల్లు, పులి కృష్ణ, ఏ. ప్రభాకర్, ముత్తె భానయ్య, దుర్గం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లో ఏబీవీపీ (ABVP) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో రాష్ట్ర బడ్జెట్ 2026--27లో విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మల్యాల రాకేష్, పూసాల విష్ణు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతులు, బోధన సిబ్బంది కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే చెల్లించి, హాస్టళ్లలో మెరుగైన సదుపాయాలు కల్పించాలని కోరారు.రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అశ్విని, నిత్య శ్రీ, మురళి, ఆకాష్, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలు ..

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలో రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలలో 2026--27 విద్యా సంవత్సరానికి నాలుగవ తరగతిలో ప్రవేశాల కోసం మండల స్థాయి ఎంపిక పోటీలు ఈనెల 20వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సరస్వతి తెలిపారు. ఈ ఎంపిక పోటీలు జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఉ. 9.00 గంటల నుండి ప్రారంభమవుతాయని ఆమె వెల్లడించారు. క్రీడలపై ఆసక్తి కలిగిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇది మంచి అవకాశమని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 1 సెప్టెంబర్ 2017 నుండి 31 ఆగస్టు 2018 మధ్య జన్మించిన వారై ఉండాలని మొత్తం ఏడు రకాల శారీరక సామర్థ్య పరీక్షలను నిర్వహించి అర్హత సాధించిన విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే తదుపరి ఎంపిక పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో చదువుతున్న అర్హత కలిగిన విద్యార్థులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. క్రీడలలో ప్రతిభ కనబరచే విద్యార్థులకు రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలలో మెరుగైన శిక్షణతో పాటు విద్యా అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పూర్తి వివరాల కోసం దాసరి రమేష్ (పీఈటి, జెడ్పిహెచ్ఎస్ తెలుకుంట) 9490674874, శ్రీనివాస్ (పిడి, జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ జూలపల్లి) 8897654236, మహేందర్ (పిడి, జెడ్పిహెచ్ఎస్ వడుకపూర్) 8179840265లను సంప్రదించాలని సూచించారు.

## సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3 లక్షల ఎల్ఓసీ మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి వైద్య సహాయం అందింది. సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించడంతో కుటుంబానికి ఉపశమనం లభించింది. మంథని నియోజకవర్గం కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన వైనాల రాజయ్య ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరమని కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబు ని సంప్రదించారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందించి సీఎంఆర్ ఎఫ్ ద్వారా రూ.3 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. అనంతరం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆసుపత్రి సహాయకులు ఆ ఎల్ఓసీ ని రాజయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రూ.3లక్షలు వైద్య సహాయం మంజూరు చేసి అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి రాజయ్య కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సహాయం అందించేందుకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎల్లప్పుడూ ముందుండటం పట్ల పలువురు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

## సుప్రజ మృతి పట్ల కమాన్‌పూర్ మండలంలో విషాదం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండలం మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్ర గౌడ్ చిన్న కుమార్తె పడాల సుప్రజ (35) అనారోగ్యంతో సోమవారం తెల్లవారు జామున మృతి చెందడంతో మండలం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలు ఈ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సుప్రజ రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం తెల్లవారు జామున ఆమె ఆరోగ్యం ఒక్కసారిగా విషమించడంతో కన్నుమూసినట్లు సమాచారం. ఆమె మృతి కుటుంబానికి తీరని లోటు గా మారింది. చిన్న వయసులోనే ఆమె మరణం కుటుంబ సభ్యులను, బంధువులను తీవ్ర శోకంలో ముంచింది. సుప్రజ పార్థివ దేహాన్ని గోదావరిఖనిలోని రమేష్‌నగర్ నివాసంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. సాయంత్రం ఆమె అంతిమయాత్ర నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు విచారం వ్యక్తం చేశారు. నాయకులు ఇనగంటి భాస్కర్ రావు, సయ్యద్ షాహిద్ అన్వర్, గంట వెంకట రమణ రెడ్డి, పిల్లి శేఖర్, రంగు సత్యనారాయణ గౌడ్, సుతారి రాజేందర్, సీనియర్ జర్నలిస్ట్ బుర్ర తిరుపతి గౌడ్ తదితరులు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మల్యాల రామచంద్ర గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సుప్రజ మృతి పట్ల మండలంలోని వివిధ రాజకీయ, సామాజిక వర్గాలకు చెందిన నాయకులు కూడా సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని వారు ఆకాంక్షించారు.

# బెస్ట్ ఇండియన్ గోల్డెన్ పర్సనాలిటీ అవార్డు పొందిన ప్రొఫెసర్ డా.తిరుపతి

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన పడాల తిరుపతి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఆటోనమస్) కరీంనగర్‌లోని బోటనీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పడాల తిరుపతి "బెస్ట్ ఇండియన్ గోల్డెన్ పర్సనాలిటీ అవార్డు" అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో బోటనీ విభాగాధిపతి ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్, మైక్రోబయాలజీ విభాగాధిపతి డా. రౌతు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోటనీ విభాగాధిపతి ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ మాట్లాడుతూ డా. పడాల తిరుపతి విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధి కోసం ఎం.ఎస్.సి ప్రవేశ పరీక్షలకు ఉచిత కోచింగ్ తరగతులు నిర్వహించడం, విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై వెబినార్లు, అలాగే ఇతర శాస్త్రీయ అంశాలపై ఆన్‌లైన్ వెబినార్లు, అవగాహన



కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా డా. పడాల తిరుపతి నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా సేవలందిస్తూ, జాతీయ ఐక్యతను పెంపొందించే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపెయిన్, ధర్మశాల గ్రామీణ అభివృద్ధి అవగాహన కార్యక్రమాలు, అలాగే ఇతర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి సమాజంలో మంచి చైతన్యం తీసుకువచ్చారని తెలిపారు. సమాజంలో ఉన్న చెడు అలవాట్ల నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు చేరవేయడం వంటి కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ సేవలకుగాను పడాల తిరుపతికి ఈ అవార్డు లభించడం గర్వకారణమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డా.పడాల తిరుపతి తనకు లభించిన ఈ గౌరవం తన వ్యక్తిగత కృషికి మాత్రమే కాకుండా సహచర అధ్యాపకుల సహకారంకళాశాల పరిపాలన ప్రోత్సాహానికి కూడా చెందినదని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యా,సామాజిక సేవ కార్యక్రమాలలో మరింత చురుకుగా పాల్గొంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.ఎం.డి. ఖేర్ హుస్సేన్, కె.కళాజ్యోతి, డా.బుంగా తిరుపతి,ఎం.డి.తాజుద్దీన్,ఎ.స్వరూపా రాణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

**సూర్య గంగాధర**



ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గంగాధర మండల పరిధిలోని గంగాధర,రంగారావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తూన్న సిబ్బంది కి ఆయా గ్రామాల సర్పంచ్ ల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ కార్యదర్శి, సఫాయి కార్మికులు మరియు వాటర్ మెన్లను సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న, రంగారావుపల్లి సర్పంచ్ దాసరి శంకరయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఎండనక, వాననక పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, వారిని గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం సిబ్బందికి శాలువాలతో సత్కరించి వారికి అవసరమైన సామగ్రి ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంత్రి లక్ష్మణ్ కుమార్ ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర జ్వరంతో యశోద హాస్పిటల్ లో అడ్మిట్ అయి చికిత్స పొందుతూ ఉండగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ మంత్రిని పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## 31వ తేదీ నుంచి సింగరేణి వ్యాప్తంగా అధికారులు సమ్మెకు సిద్ధంగా ఉండండి

**-అధికారులంటే ఎందుకు చులకన...మా గోడు పట్టించుకునేది ఎవరు**

**-సింగరేణి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 31వ తేదీ నుంచి అధికారులు సమ్మెకు సిద్ధంగా ఉండాలని అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య కు వినతి పత్రం అందచేశారు. కోల్ ఇండియా లో అమలు చేస్తున్న అన్ని జీత భత్యాలు, పే–అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ సదుపాయాలను సింగరేణి అధికారులకు కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు ప్రకటించిన ఇతర భత్యాలను అధికారులకు కూడా వర్తింపజేయాలని కోరారు. అదే విధంగా సంస్థలో పెండింగ్‌లో ఉన్న వివిధ పదోన్నతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ఛార్జ్‌షీట్ విచారణలను పారదర్శకంగా నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే రిలే నిరాహార దీక్షలు, ర్యాలీలు, రూల్ ప్రకారం పని చేయడం, సామూహిక సెలవులు వంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిఎంఓఏ ప్రధానకార్యదర్శి పెద్ది నర్సింహులు, ఆర్జీ–2 ఏరియా అధ్యక్షులు మాలోత్ రాముడు, ఏరియా కార్యదర్శి సంజీవ్ కుమార్, పాల నరేష్, జనార్ధన్, విశాల్ , సుగుణాకర్, రామకృష్ణ, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టేట్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

తెలంగాణ స్టేట్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కవితా రెడ్డిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు**

**సూర్య రామడుగు**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయానికి నిరసనగా వెళ్లి తహసీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు హాజరు అయి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని రాష్ట్రంలో అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని, వికలాంగుల కు,వితంతువులకు,వృద్ధులకు నూతన పింఛన్లు మంజూరు చేయడం లేదని,ఎన్నికల సమయంలో అనేక ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పెట్టుబడి సాయం ఎకరాకు 6000 రులు వేస్తామని చెప్పి మూడు విడతల పైసలు ఎగ్గొట్టి రైతులను మోసం చేస్తోందని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్,జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు కొలపురి రమేష్,దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్, మండల ఉపాధ్యక్షులు కాడే నర్సింగమ్,జాతరగొండ ఐలయ్య, సీనియర్ నాయకులు కట్ట రవీందర్,జిట్టవేని అంజిబాబు,ఉప సర్పంచ్ లు బద్ధం లక్ష్మారెడ్డి,కుమ్మరి అనిల్,నాయకులు మాదం శివ,షెవెళ్ల అక్షయ్,వడ్లూరి రాజేందర్,మునిగంటి శ్రీనివాస్, వేముల రమేష్,హరీష్ ,బూత్ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, దైవల తిరుపతి గౌడ్,వీర్ల రామచంద్రరావు,మంద రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటిని సంరక్షించుకుంటే భవిష్యత్ తరాలకు గొప్ప నిధి

**-మండల విద్యాధికారి ప్రభాకర్ రావు**

**సూర్య గంగాధర**



ప్రతి ఒక్కరు నీటిని సంరక్షించుకుంటే ఆ నీరు భవిష్యత్ తరాలకు గొప్ప నిధిలా ఉంటుందని గంగాధర మండల విద్యాధికారి ప్రభాకర్ రావు అన్నారు. ప్రపంచ జల దినోత్సవం ను పురస్కరించుకొని ముందస్తుగా నాగుల్లమల్యాల గ్రామంలో సోమవారం సరస్వతి హై స్కూల్ గర్శకుర్తి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటిని సంరక్షించుకుంటే భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. నీటిని కాపాడుకుంటే మానవాళికి ఎంతో ఉపయోగం ఉంటుం దనఅన్నారు. ఈ కార్యక్రమంలో నాగులమల్యాల గ్రామ సర్పంచ్ ఎల్. చంద్రకళ –మోహనరావు , ఉప సర్పంచ్ కె. వెంకటేశ్ , గ్రామ పంచా యతీ సెక్రటరీ కవిత పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి రాజశేఖర్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 6 గ్యారంటీలు 'అన్ గ్యారెంటీ'గా మారాయి

**- బొంతల కళ్యాణ్ చంద్ర**

**సూర్య తిమ్మాపూర్**



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు కాకపోవడంతో అవి 'అన్ గ్యారెంటీ'గా మారాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర విమర్శించారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తిమ్మాపూర్ మండల బీజేపీ నాయకులు సోమవారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ రెండున్నరేళ్లు గడిచినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేయలేకపోయి ందన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, యువ వికాస్, గృహజ్యోతి, పెన్షన్లు వంటి పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గ్యారంటీల అమలుకు బీజేపీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతం శ్రీనివాస్, బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్, పాశం రాఘవరెడ్డి, బోనాల మోహన్, దురిశెట్టి రమేష్, ఎలుకపెల్లి స్వామి, గొట్టుముక్కల తిరుపతిరెడ్డి, వేల్పుల ఓదెలు, పబ్బతిరుపతి, సత్తయ్య కుమార్, హరికృష్ణ, కమెరా వెంకటేష్, అజయ్, ఈశ్వరాచారి, జాడి రాజు, రాఘవరెడ్డి, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌టీ సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ

**- ఎస్ఈ రవీందర్**

**సూర్య కరీంనగర్ టౌన్**



హెచ్‌టీ (11KV, 33KV, అంతకంటే పై వోల్టేజ్) విద్యుత్ సర్వీసుల మంజూరును వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థ ఎంతో ఉపయోగకరంగా ఉందని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. రవీందర్ తెలిపారు. ఇప్పటివరకు ఈ విధానంలో 18 హెచ్‌టీ సర్వీసులు మంజూరు చేసినట్లు చెప్పారు. TGNPDCL పోర్టల్ ద్వారా వినియోగదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే UID నంబర్ ఉత్పత్తి అవుతుందని, ఆ దరఖాస్తులను సంబంధిత అధికారులు డాష్‌బోర్డ్ ద్వారా పరిశీలించి అవసరమైన ఎస్టిమేట్లు, ఫీజిబిలిటీ ప్రక్రియను పూర్తి చేస్తారని తెలిపారు. 11KV దరఖాస్తులను రెండు రోజుల్లో పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని, 33ఖు మరియు అంతకంటే పై వోల్టేజ్ దరఖాస్తులను కార్పొరేట్ కార్యాలయం ద్వారా అనుమతులు మంజూరు చేస్తారని వివరించారు. ఈ సింగిల్ విండో విధానం వల్ల పారదర్శకత పెరిగి, వినియోగదారులు ఆఫీసులకు రాకుండానే తమ దరఖాస్తు స్థితిని ఆన్‌లైన్ మరియు వామీ ద్వారా తెలుసుకునే సౌకర్యం కలుగుతుందని ఎస్ఈ రవీందర్ తెలిపారు.

# 2027 జనాభా లెక్కల పై అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

2027 జనాభా లెక్కలపై అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రెండవ రోజు సంబంధిత అధికారులకు ట్రైనర్లు డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ కార్యాలయం నుండి డి. వెంకట రమణ , వి. రాజ్‌కుమార్ లు పలు అంశాలపై అవగాహన కల్పించారు.



2027 జనాభా లెక్కల నిర్వహణలో భాగంగా సంబంధిత అధికారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనాభా లెక్కల నిర్వహణ విధానం, చట్టపరమైన నిబంధనలు , అధికారుల బాధ్యతల పై వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా 2027 జనాభా లెక్కల పరిచయం, జనాభా లెక్కల అధికారుల పాత్ర, చట్టపరమైన నిబంధనలు, నిధుల నిర్వహణ, మానవ వనరుల వినియోగం ప్రచార కార్యక్రమాలపై ట్రైనర్లు వివరించారు. జనాభా గణనకు సంబంధించిన పునాదిని నిర్మించే విధానాలు, భావనలు, నిర్వచనాలు , నూూ అవలోకనం (ప్రశ్నలు 1 నుంచి 34 వరకు) గురించి అధికారులకు శిక్షణ అందించారు. అలాగే జవీమీా (Census Management & Monitoring System) పరిచయం చేస్తూ అందులోని మాడ్యూల్స్, నూదీ క్రియేటర్ , లేఅవుట్ మ్యాప్ తయారీ ద్వారా నూదీ కార్వింగ్ విధానం గురించి వివరించారు. జవీమీా ద్వారా శిక్షణ నిర్వహణ, నియామక లేఖలు , ఐడి కార్డుల తయారీ, ఐడి కార్డు జారీ, లాజిస్టిక్స్ , ప్రింటింగ్ నిర్వహణపై అధికారులకు అవగాహన. కల్పించారు. అదేవిధంగా డేటా ఎంట్రీ మాడ్యూల్‌లో చేయవలసినవి , చేయకూడనివి, గ్రామం/పట్టణం/ఛార్జ్ రిజిస్టర్ల తయారీ, జవీమీా లో డాష్‌బోర్డ్‌ల వినియోగం వంటి అంశాలపై ట్రైనర్లు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా 2027 జనాభా లెక్కలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అంశాలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించబడుతున్నదని తెలిపారు. ఈ శిక్షణ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, RDO వీణ, తహసిల్దార్ లు, ఎంపిడిఓ లు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

# కార్యకర్తలను అవమానించడం ఎంపీ అర్వింద్ కు తగదు

**- బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కార్యకర్తలను నిర్మాణం చేసిన పార్టీ బిజెపి అని, అలాంటి కార్యకర్తలను విస్మరించడం, అణచివేసే ప్రయత్నం ఎంపీ అర్వింద్ కు తగదని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి హెచ్చరించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశం లో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అర్వింద్ కు ఆదర్శం తన తండ్రి అని, అలాంటి వ్యక్తికీ కార్యకర్తలు ఆదర్శం ఎట్లా అవుతారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో అన్నీ పదవులు అనుభవించి, పార్టీ ఓడిపోగానే బిఆర్ఎస్ లో చేరిన చరిత్ర మీ నాన్నదనే విషయాన్ని అర్వింద్ మర్చిపోవద్దన్నారు. అవకాశాల కోసం అన్ని ఇచ్చిన పార్టీని మారిన మీ నాన్న ను, మిమ్మల్ని చూసి బిజెపి కార్యకర్తలు నేర్చుకోవాల అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధంతం కోసం ప్రాణత్యాగాలు చేసిన రామన్న, గోపన్న, జితేందర్ రెడ్డి, మధుసూదన్ గౌడ మాకూ ఆదర్శం అన్నారు. రెండు సార్లు మీ నాన్న ధర్మపురి శ్రీనివాస్ ని ఓడగొట్టరనే ఈర్ష్యతోనే మాజీ ఎమ్మెల్యే యేండల లక్ష్మి నారాయణను



పక్కన పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అర్వింద్ వచ్చాక పార్టీ నిర్మాణం జరగలేదని, 1999,2005 లోనే మున్సిపల్ చైర్మన్ లను గెలిచి, ఎమ్మెల్యే యేండల లక్ష్మీనారాయణ ను గెలిపించిన చరిత్ర బిజెపి ది అని అర్వింద్ గుర్తుంచుకోవాలన్నారు. మెట్‌పెల్లి, రాయికల్ లో మెజార్టీ స్థానాలు బిజెపి గెలిస్తే ఎందుకు పార్టీకి చైర్మన్ పీఠం దక్కేలా ప్రయత్నం చెయ్యలేదో పార్టీకి, క్యాడర్ కు, ప్రజలకు అర్వింద్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల లో అంకుల్ ఆనందం కోసం మున్సిపల్ ను బిజెపి వశం కాకుండా తాకట్టు పెట్టిన విషయం ఎంపీ అర్వింద్ గుర్తు తెచ్చుకోవాలని హితవు పలికారు. నిజాయితీ గురించి, సిద్ధాంతం గురించి మాట్లాడే నైతికత అర్వింద్ కు లేదని, ఆయన డిక్టేటర్ లా ఫీల్ అవడం సబబు కాదన్నారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన ఓట్లు ప్రత్యేక పరిస్థితి తో పాటు పార్టీ గ్రాఫ్, మోదీ చరిష్మా తప్ప నువ్వు చేసింది ఏమి లేదని గ్రహించాలని సూచించారు. కార్యకర్తలు అధైర్యపడొద్దని, అందరం కలిసి పార్టీని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. మన మౌనం వల్ల పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కార్యకర్తలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. తాము పార్టీలోనే ఉన్నామని, ఉంటామని తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు నాయకత్వం లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశం లో బిజెపి సీనియర్ నాయకులు ఏసిఎస్ రాజు, లింగంపెట శ్రీనివాస్, కౌన్సిలర్ అరవ లక్ష్మి, చీటీ చంద్ర శేఖర్ రావు, ఆంకర్ సుధాకర్, లింగ రెడ్డి, తకుర్ కిషోర్ సింగ్, గోగికర్ మహేందర్, గొడిషెల నాగరాజు, బుర్ర ప్రమోద్, కూర్మచలం సతీష్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

**- తహసీల్దార్ కు బీజేపీ నాయకుల వినతి**

**సూర్య,రాయికల్**



రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా ఆరు గ్యారంటీలు అమలు చేయాలని కోరుతూ రాయికల్ తహసీల్దార్ కు బీజేపీ నాయకుల వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని,రైతు బందు 15000 ఇవ్వాలని,రైతు బోనస్ ఇవ్వాలని,మహిళలకు 2500 ఇవ్వాలని పెన్షన్లు 4000 పెంచాలని,విద్యార్థుల ఫీజు రెంబర్స్మెంట్, అంబేద్కర్ అభయ హస్తం కింద దళితులకు 12000, నిరుద్యోగ భృతి ఇవ్వాలని,ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు,కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు తులం బంగారం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, మండల,పట్టణ ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ కూనారపు భూమేష్ ఉపాధ్యక్షుడు అల్లే నర్సయ్య, సింగనీ సతీష్ కార్యదర్శి చందా రమేష్, ఎస్టీ మోర్చ నాయకులు బనావత్ తిరుపతి, ఉపాధ్యక్షులు ఉడుత రవీందర్, కార్యదర్శి నల్లాల శేఖర్,సామల్ల సతీష్,హాపవత్ గంగాధర్,అదిరెడ్డి కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు..

# ఉచితంగా గాలి కుంట నివారణ టీకాలు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని శానబండ గ్రామంలో ఉచితంగాగాలికుంటు నివారణ టీకాలను సోమవారం డాక్టర్ పి శ్రీ ప్రియ 43(ఆవులు. ఎడ్లు), 26గేదెలకు టీకాలనువేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదం భాస్కర్, ఉప సర్పంచ్ కడారి రజిత,కార్యదర్శి మారుతి, వార్డు సభ్యులు గాదం శ్రావన్ కుమార్ శంకరయ్య , రవి మల్లేష్ చంద్ర య్య,పశు వైద్య సిబ్బంది, ఎల్ ఎస్ ఏ ఎస్ రాజేందర్, ఓ ఎస్ జి నవీన్, కేపీ లక్ష్మి, కుమార్ పాల్గొన్నారు.

# ఈ నెల 20న మండల స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్

**సూర్య,రాయికల్**

ఈ నెల 20వ తేదీన స్పోర్ట్ స్కూల్ లో 4 వ తరగతి అడ్మిషన్ కొరకు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9గంటలకు రిజిస్ట్రేషన్ ఫారం తో రిపోర్ట్ చేయవసిందిగా మండల విద్యాధికారి రాఘవులు తెలిపారు. ఇందులో పాల్గొనే విద్యార్థులకు 1.30 మీటర్ల పరుగు,స్టాండింగ్ బ్రాడ్ జంప్,వర్టికల్ జంప్800 మీటర్ల పరుగు,ఫ్లెక్సీ బిలిటిటీ టెస్ట్,మెడిసిన్ బాల్ త్రో,షటిల్ రన్ నందు పోటీలు నిర్వహించి సెలెక్షన్స్ నిర్వహించ బడునని,మిగతా వివరాలకు క్రిష్ణ ప్రసాద్ పిడి ని 9440037393 నీ సంప్ర దించగలరని తెలిపారు.

# వివాహానికి రూ.20 వేల ఆర్థిక సహాయం

**- ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తా**

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గంలో సోమవారం జరిగిన పలు వివాహాలకు విహెచ్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఆటో యూనియన్ నాయకులు ఈర్ల ఐలయ్య కుమార్తె వివాహానికి హాజరైన ఆయన, వివాహ ఖర్చుల కోసం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం, ముఖ్యంగా పేద ఆటో డ్రైవర్లకు అండగా నిలిచి అన్ని విధాలుగా చేయూతనందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, కడార్ల శ్రీధర్, మాటేటి రాజేశం, బండి రాజు, ఎల్కపల్లి అంజయ్య, ఎంపెల్లి నారాయణ, బూరుగు వంశీ, క్రిష్ణ, కొండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో అధికారులం సమ్మె చేసుడు తథ్యం

**- జీఎంలకు వినతిపత్రం ఇచ్చిన కోల**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో అధికారుల సమ్మె చేపట్టడం తథ్యమని ఆర్జీ-3 సిఎంఓఎ-అధికారుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్ జోష్యం చెప్పారు. తమ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ అధికారుల సంఘం నాయకులతో కలిసి జీఎంలు సుంకర మధుసూదన్(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వరరావు(ఏపిఎ) లకు వినతిపత్రం అందజేశారు. కోల్ ఇండియా లో అమలవుతున్న పే అప్ గ్రేడేషన్ సింగరేణి అధికారులకు అమలు చేయాలని, కోల్ ఇండియా కంపెనీలో చెల్లించుచున్న అన్ని భత్యాలు పే-అప్ గ్రేడేషన్ మరియు పి.ఆర్.పి సింగరేణి అధికారులకు చెల్లించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు ప్రకటించిన ఇతర భత్యాలు అధికారులకు కూడా అమలు చేయాలని, వివిధ పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలని, ఛార్జ్ షీట్ విచారణలను పారదర్శకంగా నిర్వహించి త్వరితగతిన ముగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సిఅండ్ఎండి కి తమ యొక్క వినతిని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3, ఏపిఎ అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సెక్రటరీ ఎస్.శ్రీనివాస్, ట్రెజరర్ బి.విక్రమ్, జాయింట్ ట్రెజరర్ పులి మహేందర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కలవేన ఐలయ్య(ఎస్టేట్స్ ఆఫీసర్), ఫైనాన్స్ డిజిఎం సి.జె. సురేఖ, ఎస్వోటు జీఎంలు ఎం.రామ్మోహన్, బి.సత్యనారాయణ, ఆర్జీ-3 ఎజిఎం సుధాకర రెడ్డి(ఈఅండ్ఏం), డిజిఎం పి.సుదర్శనం (పర్సనల్), సివిల్ డిజిఎం రాజేంద్రకుమార్, ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఓసీపీ-1 మేనేజర్ పాపయ్య, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- తాహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకుల ధర్నా**

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడ రమేష్**

**సూర్య గంభీరావుపేట**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చి న హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆరోపిం చారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యం ముందు బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని తహసిల్దార్ మారుతీ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోడె రమేష్ మాట్లా డుతూ.. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేలు, గ్యాస్ సబ్సిడీ, గృహజ్యోతి, ఇందిరమ్మ బిల్లుల చెల్లిం పులలో పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.